HISTORY

MODERN INDIA

T/M

UPSC CSE MAINS

VOLUME-IV

NOTES OF

PALLAVI AKURATHI, IAS

AIR-55 (CSE-2008)

SRINIVASA XEROX

PROP: M.CHENCHI REDDY

ASHOKNAGAR X ROADS, HYD-20.

9246577890,9949833833

రేపటి విజేతలందరికీ శుభాకాంక్షలతో...

ఏ విజయాన్నైనా చాలా మంది కలిసికట్టుగా ప్రయత్నించినప్పుడే సాధించడం వీలవుతుంది. నేను కూడా ఐ.ఏ.ఎస్. సాధించడానికి మా అమ్మ నాన్నలు (శ్రీమతి ఆకురాతి భోగేశ్వరి, డా॥ ఆకురాతి కోదండరామయ్య) ఎంతగానో తోడ్పడ్డారు వారి కృషితో నా కృషిని కలుపుకుని ఈ విజయం సాధించాను. - **ఆకురాతి పల్లవి**

గత 8 సంవత్సరాల నుంచి ఎనలేని కృషితో పట్టుదలతో శ్రమించి ఇంగ్లీష్‌లో ఉన్న ఎన్నో పుస్తకాలను చదివి తనదైన శైలిలో తెలుగులోకి తర్జుమా చేసి తెలుగులోనే సివిల్స్ వ్రాసి విజయకేతనం ఎగురవేసిన **ఆకురాతి పల్లవి** ఎంతో కష్టపడి తయారు చేసి సంపాదించిన జ్ఞానాన్ని ఆమె వరకే పరిమితం కాకుండా మెటీరియల్ ద్వారా అందరికీ అందుబాటులోకి తెచ్చినందుకు వారికి కృతజ్ఞతలు.

అనువాదం చేసేటప్పుడు చాలా సమస్యలు ఎదురవుతాయి. ఎందుకంటే ఒక భాషా నిర్మాణం మరో భాషా నిర్మాణంతో పూర్తిగా సరిపోదు. అటువంటి ఎన్నో సమస్యలను ఎదుర్కొని ఇంగ్లీషు నుండి తెలుగులోకి అతి సులభ పద్ధతిలో తర్జుమా చేసి ఆ మెటీరియల్‌ను తెలుగు మీడియం విద్యార్థులకు అందుబాటులోకి తేవాలనే నా కోరికను మన్నించినందుకు నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు.

ప్రతి మనిషిలో అనంతమైన శక్తి దాగి ఉంటుంది. దానిని వినియోగంలోకి తెచ్చుకోవడంలోనే మనిషి విజయం ఆధారపడి ఉంటుంది. ఆ శక్తిని ఎవరైతే పూర్తిగా సద్వినియోగం చేసుకోగలుగుతారో వారే ఆకాశమే హద్దుగా విజయాలవైపు అడుగులు వేయగల్గుతారు.

అసహనంతో జరిగే ప్రయోజనమేమీ లేదు. ఓర్పువహించండి. విజయం మిమ్మల్ని తప్పక వరిస్తుంది. కావున మీ లక్ష్యానికి తగ్గట్టుగా పట్టుదలతో నిరంతరం శ్రమించండి. విజయం మీదే !

మంచి స్నేహితునిలా ఈ మెటీరియల్ ఎందరి మనసుల్లో తట్టి లేపి విజయపథం వైపు నడిపిస్తుందని ఆశిస్తున్నాను.

గమనిక: గత 8 సంవత్సరాల నుండి ఎంతో శ్రమ పడి తయారుచేసుకోబడ్డ ఈ మెటీరియల్‌ను అందరికీ అందుబాటులోకి తేవాలనే సంకల్పంతో ఉచితంగా ఈ మెటీరియల్‌ను **శ్రీనివాస జిరాక్స్ సెంటర్**‌లో ఇవ్వడం జరిగింది. కేవలం జిరాక్స్‌కైన మొత్తమునే చెల్లించి ఈ మెటీరియల్ పొందవచ్చు.

మీ ఉన్నతిని ఆశిస్తూ....

ఎ. మధుసూదన్ రెడ్డి, Civil Aspirant

Books that I referred to prepare this material

MODERN INDIA

1. Grover & Grover***
2. Bipin Chandra NBT "స్వాతంత్ర్య సమరం"
3. Bipin Chandra & Others Penguin Publications
4. Sarkar***
5. Bipin Chandra
   ఆధునిక భారతదేశ చరిత్ర for Economic History
6. Datta & Sundaram for Economic History
7. తెలుగు అకాడమి వైదేహి, అల్లాడి
8. తెలుగు అకాడమి ఆధునిక భారత ఆర్థిక చరిత్ర
9. అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ ***
10. NCERT ***
11. IGNOU ***
12. Brilliant Material
13. Spectrum History
14. కృష్ణారెడ్డి బుక్స్
15. తెలుగు అకాడమి "రాజనీత తత్త్వవిచారము"
16. Hanumantha Rao

Vol. (7)

పల్లవి. ఆకురాతి

"MODERN INDIA"

9.6.04

Chapter-5

Q: Growth of landless labourers

జ: 1850, 1851 లో అధికారిక విచారణ ప్రకారం, (భూస్వాములకు అంటిపెట్టుకున్నవారిలో) వ్యవసాయ కూలీలలో 58 శాతం మందికి సొంత భూమి కొంత ఉంది. కాని ఈ భూమి మీద వచ్చే రాబడి, వారి మొత్తం ఆదాయంలో (దీనిలో వ్యవసాయ పనుల ద్వారా వచ్చే కూలీ డబ్బు కూడ ఉంది) సగం కంటే ఎక్కువగా ఉండదు. అందువల్ల వీరిని భూమిలేని కూలీలు అంటే వ్యవసాయ కూలీలుగానే పరిగణించవచ్చు.

ఈ వ్యవసాయ కూలీలను నాలుగు తరగతులుగా విభజించవచ్చు:

1) భూస్వాములను అంటిపెట్టుకొని ఉండే భూమిలేని కూలీలు
2) వ్యక్తిగతంగా స్వతంత్రంగా ఉండి ఇతరులకు పనిచేసే భూమిలేని కూలీలు
3) బాగా చిన్న కమతాలను కలిగివుండే చిన్న రైతులు, ఎక్కువ కాలం ఇతరుల కోసం పనిచేసే వారు
4) తమకు సరిపడ ఆదాయాన్నిచ్చేంత విస్తీర్ణం భూమి కలిగివున్న రైతులు, తమ కుటుంబాలు లేదా తమపై ఆధారపడిన వారిని వేరే మోతుబరి రైతుల వద్ద పనిచేయడానికి పంపేవారు.

మొదటి తరగతికి చెందిన వ్యవసాయ కూలీలు దాదాపు బానిస లేదా సెర్ఫ్ (serf) వంటి స్థితిలో ఉన్నారు. వారికి కూలి/వేతనం ధన రూపంలో కాక వస్తు రూపంలో లభించింది.

రెండవ తరగతికి చెందిన కూలీలలో రెండు

రకాల వారుండారు (ఇక భూమిపై వచ్చి)
i) యజమానికి పంటలో భాగము పొందువారని,
వేరే పొలాలలో కూలి పని చేసేవారు
ii) భూమిని కౌలుకి తీసుకొని వ్యవసాయం
చేసుకుంటూ, వేరే భూములలో కూలీగా పనిచేసేవారు.
భూమిలేని కూలీల సమస్య చాల తీవ్రమైనది.

వ్యవసాయ కూలీల జనాభా ఎక్కువ
ఆర్థిక స్థితికి వెనుక కారణాలున్నాయి. అవి
i) వ్యవసాయ కూలీలలో అధిక కాలం నుండి తరతరాలుగా
విస్మరింపబడిన అణగారిన వర్గాలు ఉండటం
ii) వారు నిరక్షరాస్యులు, అజ్ఞానులు కావటం
iii) వారు అస్పృశ్య గ్రామాలలో ఉండటంచేత
యూనియనగా ఐక్యం కాలేకపోవడంచేత
iv) భూస్వాముల నుంచి బేరసారాలాడి ఎక్కువ
వేతనము పొందలేకపోవడం
iv) వ్యవసాయ సీజనులోనే వారికి పని ఉండటం
అది కూడా మన దేశంలో ఖాళీగా ఉండవలసి
రావటం.
బ్రిటిష్ పాలనా కాలంలో వ్యవసాయ కూలీల
సంఖ్య చాల అధికంగా ఉండి, ~~~~
~~~~ అది త్వరగా పెరిగి పోతూ వచ్చింది.
వ్యవసాయ కూలీలు పెరిగిపోవడానికి కారణాలు:
~~~~

1) <u>పరిశ్రమలలో ఉపాధి లేకపోవడం</u>: కుటీర పరిశ్రమలు, చేతి వృత్తుల పరిశ్రమలు, బ్రిటిష్ విధానం వల్ల దెబ్బతిని క్షీణిస్తున్న, వాటి స్థానంలో ఆధునిక పరిశ్రమలు అభివృద్ధి చెందలేదు. అందువల్ల నాశనమైపోయిన సంప్రదాయ పరిశ్రమలలో పనిచేసే ప్రజలు ఉపాధి కోసం వ్యవసాయ కూలీలుగా మారవలసిన అగత్యం ఏర్పడింది. కనుమరుగవుతున్న పరిశ్రమల సంఖ్య పెరిగే కొద్దీ, భూమిలేని వ్యవసాయ కూలీలుగా మారేవారి సంఖ్య ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోసాగింది.

2) <u>జనాభా వేగంగా పెరగడం</u>: (1) <u>దేశ జనాభా విపరీతంగా పెరిగిపోవడం</u>, (2) <u>జనాభాలో 3/4 వంతు గ్రామాలలో నివసించడం</u>, (3) <u>వ్యవసాయేతర సెక్టార్లలో ఉపాధి అవకాశాలు స్వల్పం కావటంతో</u>, వ్యవసాయ భూములపై ఒత్తిడి పెరిగింది. (4) <u>ఇక కాలం నుండే పెరుగు ప్రాంతాలకి కదలిక లేకపోవడం కూడ భూమిపై జనాభా ఒత్తిడి తీవ్రతరం కావడానికి</u> దోహదం చేసింది.

3) <u>గ్రామీణ ప్రజల ఋణభారం</u>: సన్నకారు రైతులలో ఎక్కువ భాగం అప్పుల ఊబిలో పీకల లోతు వరకు కూరుకుపోయారు. అసలు, వడ్డీలు తీర్చలేక, వారిలో చాలామంది తమ భూములను కోల్పోయారు. వారికి వ్యవసాయ కూలీలుగా పనిచేయడం తప్ప వేరే గత్యంతరం లేదు. భూమిని కోల్పోని వారు కూడా అప్పు చేసిన అసలు, వడ్డీలను తీర్చుటకు కూలీలుగా పనిచేయవలసి వచ్చేది.

అన్యాయమైన మరియు విపరీతమైన భూమి శిస్తు

(4) అనుత్పాదక కమతాలు (uneconomic holdings):
వ్యవసాయ కమతాలను విభజించుకుంటూ పోవటం ప్రక్రియవలన (తండ్రుల నుంచి కొడుకులకు వారసత్వంగా వచ్చే భూమిని పంచుకోవడం ద్వారా) పెద్ద కమతాలు ముక్కలు ముక్కలై, ఆర్థికంగా అనువైన వ్యవసాయానికి వీలులేక పోయింది. సాంద్ర భూమిలో వ్యవసాయం మీద జీవనాధారం తప్పుడై పోవడంతో రైతులు, వ్యవసాయ కూలీలుగా మారినారు.

5) ద్రవ్య విధానం వ్యాప్తి: సంప్రదాయకమైన వ్యవసాయంలో కూడా ద్రవ్య విధానం వ్యాప్తి చెందటంతో చెల్లింపులు వస్తురూపాన కాక, ద్రవ్యరూపంలో చేసే వీలు కల్గింది. దీంతో భూస్వాములు, కూలీలను వినియోగించుకొని వారికి ద్రవ్యరూపంలో వేతనాలు ఇవ్వడం ఆరంభమైంది. వేతనాలు ద్రవ్యరూపంలో ఇవ్వటంతో కూలీలు కూడా భూమికి కట్టుబడి ఉండవలసిన అవసరం లేకపోయింది. ఆర్థికంగా భూమి యజమానులు, ముఖ్యంగా రైతులు భూస్వాములు కూలీ చేత పనిచేయించుకోవటం తేలికయింది.

బ్రిటిష్ పాలనా కాలంలో వ్యవసాయ కూలీల వేతనాలు చాలా తక్కువగా ఉండి, వారి పరిస్థితి కడు దయనీయంగా ఉండేది. వారి పరిస్థితిని మెరుగు చేయుటకు క్రింది సూచనలు చేయబడినవి (i) వెట్టిచాకిరి రద్దు చేయడం (ii) వ్యవసాయంలో కనీస వేతనాలు అమలు పరచడం (iii) వ్యవసాయంలో ఉన్న భూమిలేని

తోటలకు పునరావాసం కల్పించటం (iv) వ్యవసాయాన్ని ఒక వృత్తిగా అభివృద్ధి చేయటం (v) వ్యవసాయ కూలీలను ట్రేడ్ యూనియన్లుగా ఏర్పడేటట్లు చేసి వారిని భూస్వాముల, వడ్డీ వ్యాపారుల పీడన నుండి (ఉద్యమాల ద్వారా) రక్షించడం

vi) గ్రామీణ కూలీలకు, చిన్న కర్షకులకు, ప్రభుత్వ పనుల్లో ఉపాధి కల్పించటం, చివరిగా

vii) సహకార గ్రామీణ వ్యవస్థను ఏర్పాటు చేసి అందరికీ సమాన హక్కులు, విధులు, అవకాశాలు కల్పించటం.

5) <u>ఉత్పత్తి విధాన వ్యాప్తి</u> : బ్రిటిషు వారు రాక పూర్వం పంటలో కొంత భాగం శిస్తుగా చెల్లించడం ఆచారంగా ఉంది. పండిన పంటలో ఇంత భాగం ఇవ్వడం అనే ఒడంబడిక ద్వారా రైతుకు కనీసం ఆదాయం ఉండేది. కాని బ్రిటిషువారి విధానం ధన రూపంలో శిస్తు చెల్లించాల్సి రావడం లేదా దానికి తోడు పండిన పంటలో గాని ఇటు ఆ ఏడాది మార్కెట్ ధరల లో గాని ఏ మాత్రం సంబంధం లేకపోవడం వల్ల రైతు మార్కెట్ లో ధరలు పడిపోతే తీవ్రంగా నష్టపోయేవారు. ఫలితంగా కష్టపడ్డప్పటికీ ప్రభుత్వం భూములు వశం చేసుకునేది. రైతు వ్యవసాయకూలీగా మారాల్సి వచ్చేది.

6) వడ్డీ వ్యాపారుల మోసం

7) భూమిని ప్రైవేటు ఆస్తిగా మార్చడం

Q: గ్రామీణ ఋణభారం

జ: చూ.పే. 171 (రైతాంగం పేదరికం) ఆధునిక భారత చరిత్ర బిపిన చంద్ర

Q: Limited growth of Modern Industry

జ: చూ.పే. 177. ఆధునిక భారత చరిత్ర బిపినచంద్ర

Q: Railways

ప్ర: బ్రిటిష్ వారు ఇండియాలో రైలు మార్గాలను నిర్మించడానికి కారణాలు ఏవి?

జ: ఇంగ్లాండ్ రైల్వే మార్గాల వలన తమ పారిశ్రామిక ఉత్పత్తుల కోసం ముడిసరుకు ప్రాంతాలకు చేరవేసే అవకాశం ఉంటుందని, తమ ఉత్పత్తులకు మార్కెట్ విస్తరిస్తుందని (1), ఇంతవరకు చేరుకోలేని ప్రాంతాలకు మార్కెట్ చేయవచ్చని బ్రిటిష్ వర్తకులు భావించారు. అలాగే తమ వలసలను (ఇంగ్లాండులోని) ముడిసరుకులు, ధాన్యాలను తరలించడానికి (2) రవాణాకు వీలుగా ఉంటుందని కూడా వారు భావించారు. భారత ప్రభుత్వం రైలు మార్గాలు, సైనికులను (3) త్వరగా తరలించడానికి సహాయం చేస్తాయని, ఇంకా ఇలాగే ఇండియాను ఏకీకృతంగా పరిపాలించవచ్చని, తద్వారా తమ అధికారాన్ని అంతర్గత తిరుగుబాట్ల నుండి, విదేశీ దండయాత్రల నుండి కాపాడుకోవచ్చని భావించారు. ఇంగ్లాండులోని బ్రిటిష్ వ్యాపారస్థులు, పెట్టుబడిదారులు, తమ వద్ద మిగిలిన [illegible] ధనాన్ని (4) పెట్టుబడిగా ఇండియాలో

పెట్టుబడులు గా

రైళ్ళు అభివృద్ధి కోసం మరొక్క అవకాశంగా
భావించారు. వారి పెట్టుబడులు సురక్షితమైన
మార్గం మరియు అనువైన భావించారు. బ్రిటిష్
భారత ఉద్యోగాలు వారి ఉద్యోగులైన
రైల్వే ఉద్యోగులు, రైలు ప్రయాణం. వాగన్లు మొదలైన
వాటికి ప్రయాణాలు రైళ్ళు outlet అవుతాయని
మార్గం వారి ఉపయోగపడతాయని నమ్మారు.

11.6.04

1832 నుంచి ఇంగ్లండులో చాలా వర్గాలనుండి 9
ఇండియాలో రైలుమార్గాల నిర్మాణానికి సూచనలు వచ్చాయి.
ఇంగ్లండులోని రైల్వే కంపెనీలు ఈ ఇండియాలో రైల్వేల
మీద పెట్టే పెట్టుబడికి కొంత వడ్డీని గ్యారంటీ ఇవ్వాలని
డిమాండ్ చేశాయి. 1847లో ఇవ్వబడిన ఒప్పందంగా
కంపెనీ 25 సం|| లపాటు వరకు 5% వడ్డీని గ్యారంటీ
ఇచ్చేటట్లు ఒప్పందంగా రైల్వే కంపెనీలకు అంగీకారం
లభించింది.

ఈ దశలో డల్హౌసీ ఇండియాకు గవర్నర్ జనరల్గా
వచ్చి, రైల్వే ప్రణాళికలను ప్రాధాన్యం తీసుకొచ్చాడు.
రైల్వే కంపెనీలు ఏ లైని నిర్మాణం క్రింద పనిచేయటం
ప్రారంభించాయి. డల్హౌసీ మొదటి రైల్వేలైన్ను
బొగ్గు గనుల ప్రాంతమైన రాణీగంజ్ నుంచి హౌరాకు
ప్లాన్ చేశాడు. రెండో మార్గముగా బొంబాయి నుంచి
థానే వరకు ప్లాన్ కాగా, ఈ మార్గమే 1853 నాటికి
పూర్తి అయి ప్రారంభింపబడినది. 1853 తర్వాత
పెద్ద రైలు మార్గాలకు ప్రణాళికలు ప్రారంభించటం ప్రారంభించారు.
పది సంవత్సరాల కాలంలో పదహారు రైల్వే
కంపెనీలకు రైల్వేల నిర్మాణాన్ని అప్పగించారు. భారత
ప్రభుత్వము భూముల్ని ఉచితంగా అందజేసి, గ్యారంటీ
ఇచ్చిన వడ్డీ రేటును కూడా చెల్లించింది.

1869 నాటికల్లా ఈ గ్యారంటీ పొందిన కంపెనీలు
దాదాపు 6000 కి.మీ. రైలు మార్గాన్ని నిర్మించాయి. అయితే
ఇది చాలా నెమ్మదిగా జరగటమే గాక చాలా ఖర్చుతో
కూడుకుంది. దీంతో గవర్నమెంటు స్వయంగా రైల్వే నిర్మాణం
చేపట్టింది గానీ, తరువాత కాలంలో, పెట్టుబడిదారుల్ని

లో సంబంధం లేకుండా, ... ఏప్రిల్ 1879 లో
కొత్త రైల్వే గ్యారంటీ పద్ధతి ని అమలు పరిచారు. ఈ
పద్ధతిలో 3.5% వడ్డీ గ్యారంటీ ఇవ్వబడి, 25 సం||
తర్వాత రైల్వే కంపెనీ పెట్టుబడి వాటికి చెల్లించి
వేయబడినవి. అప్పుడు రైల్వేలు ఇండియా సెక్రటరీ
ఆఫ్ స్టేట్ యొక్క ఆస్తి అయ్యాయి. ప్రభుత్వం
కూడా సొంత ప్రత్యక్ష రైల్వే నిర్మాణం కొనసాగించింది.
1905 నాటికల్లా దాదాపు 45000 కి.మీ. పొడవుగల
రైలు మార్గ నిర్మాణం పూర్తయింది.

Q: ఇండియన్ రైల్వేల అభివృద్ధిలో ముఖ్యమైన అంశాలు

జ: 1. ఇండియాలో రైల్వే నిర్మాణాల కయిన మొత్తం
దాదాపు రు.350 కోట్ల మొత్తం బ్రిటిష్ పెట్టుబడి-
దారుల నుండి వచ్చినది. భారతీయుల పెట్టుబడి
నామమాత్రమే.

2. రైల్వే నిర్మాణాల ప్రాజెక్టులు మొదటి 50 సం|| రైల్వే
కంపెనీలకు నష్టాలు కల్గించాయి. దీంతో పెట్టుబడుల మీద
వడ్డీ కట్టటాని ప్రభుత్వం బద్ధులయింది. గ్యారంటీ
ఇవ్వబడినందున ప్రభుత్వం దీనిని భరించింది.
అయితే ఈ భారం అంతా పన్నుల చెల్లింపు
భారతీయ ప్రజలపై మోపబడింది. 1850
ప్రాంతంలో ఇంగ్లండులో వడ్డీరేటు 3% ఉండగా
రైల్వే కంపెనీలకు గ్యారంటీగా 5% వడ్డీ ఇవ్వబడటం

ప్రత్యేక గమనార్హం. ఈ విధంగా గ్రంథాలయ శాస్త్ర
తరగతులలో మార్పు వచ్చిన, ~~[illegible]~~ (ప్రత్యేక
పెట్టుబడి విలువ, ఇతర తరగతులలో పెట్టుబడి
మార్పు పెట్టిన పెట్టుబడి విలువ కంటే ఎక్కువ
ఉండాలి. ~~[illegible]~~ ఇది పన్నుల చెల్లింపు భారతదేశంలో
~~[illegible]~~ భారంగా పరిణమించింది.

3. గ్రంథాలయ శాస్త్రం ప్రణాళికాకరణ, నిర్వహణ,
విద్యావిధానం అన్ని కూడా ~~[illegible]~~ గ్రంథాలయ ప్రత్యేక
సామాజిక వాస్తవ ~~[illegible]~~. ఆర్థిక పరంగా, రాజకీయపరంగా
విలువల పరంగా బలపడిందంటే ~~[illegible]~~
చేపట్టబడినది కాని, భారతదేశంలో ఆర్థిక, రాజకీయ
సంక్షేమము కొరకు చేసినవి కావు. శాస్త్రవేత్తల
నిర్వహణ ఎక్కువగా మౌలిక సదుపాయాల ~~[illegible]~~ ప్రత్యేకంగా
ఉపయోగించే ~~[illegible]~~ ఎలక్ట్రానిక్ పరికరాలను ఏర్పాటు
చేసి పరిశోధన పద్ధతులను తయారు చేయబడినవి.
అయితే గ్రంథాలయాల వ్యవస్థలకు కావలసిన
మౌలిక సదుపాయాలు లభ్యమవ్వటం లేదు కాని,
విద్యార్థులకు అవసరాల మార్పు చెందినా కాని
వృత్తిలో ఉపయోగపడుతుంది. కానీ పూర్తిగా నూతన
చేసే పరిశోధనలు, గ్రంథాలయాలలో ప్రత్యేకంగా
చేసే పరిశోధనల ప్రయోజనం కలిగించాలంటే
శైలి విధానాలు [illegible] భారతదేశంలో

సరుకులపై ఈ ఛార్జీలు అధికంగా విధించి బాగా వివక్షతలను ప్రదర్శించారు.

Q: ఇండియాలో రైల్వే నిర్మాణాల ప్రాముఖ్యత

జ: ఇండియాలో బ్రిటిష్ పాలనలో చెప్పుకోదగ్గ ముఖ్యమైన అంశాల్లో రైల్వేల నిర్మాణం ఒకటి. రైల్వే నిర్మాణాల వలన సరకులను ఒక చోటు నుంచి మరొక చోటికి తీసుకొని పోవడం చౌకైన, సులభతరం, వేగవంతం అయింది. వీటివలన ఉత్పత్తి కేంద్రాలకు ఇంధనం, ముడిసరుకులు తీసుకొని రావడం, ఆ కేంద్రాల నుండి ఉత్పత్తి అయిన సరకులను వివిధ మార్కెట్ ప్రాంతాలకు చౌకగా చేరవేయడానికి వీలు కలిగింది. దీని వలన (1) పారిశ్రామిక అభివృద్ధికి వీలు కలిగింది. రైల్వేల వలన, గతంలో ఇంతకుముందెన్నడూ లేని విధంగా, (2) దూర ప్రాంతాలలో సమాచార వ్యవస్థలు ఇంకా లభిస్తున్న మార్పు క్రమంలో వేగవంతంగా చేయడానికి వీలు కలిగింది. కరువు వచ్చిన ప్రాంతాల నుండి కరువు ఉన్న ప్రాంతాలకు సరకులను వేగంగా తరలించడానికి అవకాశం ఏర్పడింది. రైల్వేల నిర్మాణం (3) ఇండియాలోకి పెట్టుబడుల రాకతో విషయంలో ఒక నూతన శకానికి నాంది పలికి, వర్తకులు, ఫైనాన్స్ నిర్వహణలో జాయింట్ స్టాక్ పద్ధతికి ప్రోత్సహించింది.

వివిధ కులాల వాళ్ళు కలిసి ప్రయాణం చేయడం

వేలు భారతీయులు ఒక చోటు నుంచి ఇంకొక చోటికి వెళ్లడానికి (కరతకాలు) వీలు కలిగించాయి.

వివిధ ప్రాంతాల ప్రజలు భారతీయులు (4) కరతకలో వచ్చిన అవకాశాన్ని వెన్వెంటనే నూతన భారతాన్ని నిర్మించడానికి ఉపయోగించుకున్నారు (రైల్వేల నిర్మాణం వల్ల ఇంగ్లాండు నుంచి దిగుమతి చేసుకున్న యంత్ర వస్తువులు, మార్కెట్లు గ్రామాలను కూడా చేరి ఆ గ్రామాలలో (1) చేతివృత్తుల పరిశ్రమలు నాశనమైనాయి. ఉదాహరణకు బెంగాల్‌లో 19 వ శతాబ్దం లోని కుటీర పరిశ్రమలు చేతివృత్తుల పరిశ్రమలు నాశనం కాగా, పంజాబులో మాత్రం ఆలస్యంగా నాశనమైనాయి. 1911 లో పంజాబ్‌లో కూడా రైల్వే మార్గ విస్తరణతో ఆ ప్రాంతంలో చేతివృత్తుల పరిశ్రమలు క్షీణించాయి. అమెరికన్ రచయిత డి.హెచ్. బుచానన్ వర్ణించినట్లు "బ్రిటిష్ ప్రభుత్వంతో సంబంధం లేకుండా వేరుగా ఉన్న స్వయం సమృద్ధ గ్రామ సమాజాన్ని, ఉక్కు పట్టాలు ముక్కలు చేశాయి. వాటి జీవ రక్తం కారిపోయింది." అయితే ఇంగ్లాండులో బూర్జువా రచయిత హెర్బర్ట్ స్పెన్సర్ అన్నట్లు "ఇండియాలో రైల్వేలు స్థిరంగా ఉన్న సమాజానికి బురదలో దింపిన స్తంభం (post) వంటిది,

పునాది స్థాపం

ముఖ్య (ప్రగతి శీల సమాజ నిర్మాణానికి దోహదం చేశాయి". 4(a) సాంఘిక విమోచన, జాతీయ 4(b) సాహిత్యపరమైన [illegible] (ఆధునికత) సంస్కరణలకు పునాది వేశాయి)

Q: India as market for British industry.

జ: బ్రిటన్‌లో పారిశ్రామిక విప్లవం సంభవించిన నాటినుండి ఇండియా బ్రిటిష్ వస్తువులకు మార్కెట్‌గా మారుతుందని చెప్పవచ్చు. పారిశ్రామిక విప్లవం బ్రిటిష్ ఆర్థిక వ్యవస్థను విప్లవాత్మకంగా ప్రభావితం చేసినది. ఇండియాలో ఆర్థిక సంబంధాలను కూడా తీవ్రంగా ప్రభావితం చేసినది. పారిశ్రామిక విప్లవం బ్రిటన్ వస్త్రాలను ఆర్థిక విస్తరణ విధానములో వ్యాప్తి (expand) అవ్వడానికి దోహదం చేసింది. ఇండియా వలస రాజ్యంగా ఉండటంవల్ల బ్రిటన్ మధ్యాంతర వర్తకము క్రమంగా అభివృద్ధి చెందుటకు అవకాశాలు బాగా ఏర్పడింది. ఈ పారిశ్రామిక విప్లవానికి పెట్టుబడిగా అవసరమైన వస్త్ర ఉత్పత్తులను బాగా వర్తించినది. బ్రిటన్ ఇండియాని వలసరాజ్య విధానపు వర్తకము అనుసరించటంవల్ల

పారిశ్రామిక విప్లవం వృద్ధి చెందటానికి అది దోహదం చేసింది. పారిశ్రామిక విప్లవ ఫలితంగా ఇండియా, ఇంగ్లాండుకు కావలసిన వ్యవసాయ, ముడి సరుకులు ఎగుమతి, ఇంగ్లాండు పరిశ్రమలలో ఉత్పత్తి అయిన సరుకు ఇండియాకు దిగుమతి చేయడం వలన ఇరు దేశాలకు అన్యాయం జరిగింది.

పారిశ్రామిక విప్లవం బ్రిటన్లో శక్తివంతమైన ఉత్పత్తిదారుల వర్గాన్ని తయారుచేసింది. ఈ వర్గం సంపన్నులయి, రాజకీయ ప్రభావము పెరిగిన తర్వాత, తమ ఇండియాకు పారిశ్రామిక ఉత్పత్తులను ఎగుమతి చేయాలని, ముడి పత్తి వంటి ముడి సరుకులను ఇండియానుండి దిగుమతి చేసుకోవాలని వారు కోరారు. 1769లో బ్రిటిష్ పారిశ్రామిక వేత్తలు ఈస్టిండియా కంపెనీ ~~ఖర్చు ప్రకారం~~ ప్రతి సంవత్సరం £ 3,80,000 విలువగల ఉత్పత్తులను ఇండియాకు ఎగుమతి చేసేందుకు వీలుగా చట్టం ~~చేశారు~~ చేయించారు. బ్రిటిష్ నూలు వస్త్రములు ఉత్పత్తి ముఖ్యంగా ఇండియాకు 1794లో కేవలం £ 156 విలువగల ఎగుమతులు కాగా 1813 నాటికి వీటి ఎగుమతుల విలువ £ 110,000 అయి పెరిగింది. ఎగుమతులలో ఈ అభివృద్ధి లాంకషైర్ ఉత్పత్తిదారులను సంతృప్తిపరచలేదు. ఎగుమతులను వృద్ధిచేసేందుకు వారు ఇతర మార్గాలను అన్వేషించసాగారు. దీని ఫలితంగా

1813 లో ఈస్టిండియా కంపెనీ యొక్క గుత్తాధిపత్యము (ఇండియా వర్తకములో) అంతం అయినది.

దీనితో ఇండియాలో బ్రిటిష్ ఆర్థిక సంబంధాలలో నూతన దశ ఆరంభం అయినది. ప్రధానంగా పేదదైన ఇండియా పారిశ్రామిక దేశమైన ఇంగ్లాండ్ యొక్క ఆర్థిక వలసగా మారిపోయి, బ్రిటిష్ పారిశ్రామిక ఉత్పత్తులకు మార్కెట్ గాను, బ్రిటిష్ పరిశ్రమలకు ముడి సరకులను అందించే వలసగా మారిపోయింది.

ఈ దశలో భారత ప్రభుత్వం, స్వేచ్ఛా వర్తక విధానమును అవలంబించినది. బ్రిటిష్ ఉత్పత్తులు ఇండియన్ మార్కెట్ లలోకి ఏవిధమైన సుంకాలు లేక ఎక్కువగా వచ్చాయి. బ్రిటిష్ ఉత్పత్తులకు ఎటువంటి దిగుమతి సుంకం లేకపోవటం భారతీయ ఉత్పత్తులకు ఉన్న కేవలం నామమాత్రంగా ఉండేది. కొత్తగా అన్ని ప్రాంతాలను జయించి తమ ఆధిపత్యం క్రిందకు తెచ్చుకోవటం, రక్షిత రాజ్యంగా ఉన్న అవధ్ వంటి రాజ్యాలను పూర్తిగా తన ఆధీనం లోనికి తెచ్చుకోవటం ద్వారా బ్రిటిష్ ఉత్పత్తులకు భారత ప్రభుత్వం మార్కెట్ ను విస్తృత పరిచింది. ఇండియాలో రైల్వేలకు ప్రాముఖ్యత పెరిగినపుడు కొంత ఆదాయము పెరిగి కొనుగోలు శక్తి పెరిగి, బ్రిటిష్ ఉత్పత్తులు కొనేందుకు అవకాశం

ఉంటుందని బ్రిటిష్ అధికారులు, రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు సూచనలిచ్చారు. ఈ ఇండియాను [illegible] ఉత్పత్తి చేయాలని, అలా చేయటం వల్ల ఉత్పత్తయిన భారతీయులకు బ్రిటిష్ వస్త్రాల పట్ల మోజు ఏర్పడుతుందని భావించారు. ఫలితంగా బ్రిటిష్ నూలు వస్త్రాల దిగుమతుల విలువ పెరిగి 1813లో £110,000 నుండి 1856 నాటికి £6,300,000 లకు పెరిగింది. ఈ విధంగా ఇండియా బ్రిటిష్ ఉత్పత్తులకు మార్కెట్ గా మారిపోయినది.

నూలు వస్త్రాల ఎగుమతుల విలువ

1794 – £156
1813 – £110,000
1856 – £6,300,000

1769 నాటికి – కేవలం £380,000 విలువ గల వస్తువులు ఎగుమతి చేయబడినవి

Q: customs Removal, Exchange and countervailing Excise

జ: 19వ శతాబ్దం చివరి 25 సంవత్సరాలలో కూడా స్వేచ్ఛా వర్తకనాలు బలంగా వీచాయి. ఈ కాలంలో ఇంగ్లాండు ఎగుమతులపై, భారత దిగుమతులపై, ఇండియాలోకి దిగుమతి అయ్యే (ఇంగ్లాండు నుండి దిగుమతి అయ్యే) వస్త్ర వస్తువులపై సుంకాలపై తప్పనిసరిగా పన్ను విధించమని వత్తిడి చేస్తూ వచ్చింది. ఫలితంగా దిగుమతి వస్తువులపై తప్పనిసరిగా 5% పన్ను విధించారు. ఈ సమయంలో ఇండియాలో ~~...~~ నూలు వస్త్ర ~~...~~ ఉత్పత్తి చేయబడుతున్న ఉత్పత్తి ... ఈ ఇంగ్లాండులో ఉత్పత్తి అయి ఇండియాలో దిగుమతి అవుతున్న నూలు వస్త్రాలను కొల్లగొట్టింది ~~...~~ జరిగింది. ~~...~~ సంవత్సరంలో దిగుమతి సుంకాలపై వచ్చే ఆదాయంలో 1/2 వంతు నూలు వస్త్రాలపై దిగుమతుల వల్ల లభించింది. ఈ నూలు వస్త్రాలపై విధించే దిగుమతి సుంకాల

యగ్గంపు కాని, మినహాయింపు గాని భారతదేశంలో రైతాంగానికి బాగా తెల్సొచ్చింది. అయితే ఇంగ్లాండులో ప్రభుత్వంపై లంకాషైర్ ఉత్పత్తిదారుల ఒత్తిడి వల్ల, స్వదేశీ ప్రభుత్వం, భారత ప్రభుత్వంపై నూలు దుస్తులపై దిగుమతి సుంకం రద్దు చేయమని బాగా ఒత్తిడి తెస్తూ వచ్చింది. **1879** లో భారత ప్రభుత్వం నూలు దుస్తులపై దిగుమతి సుంకాలను రద్దు చేసింది. దీనికి ఇండియాలో అధికారంగాను, ప్రజలనుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయింది. కౌన్సిల్ ను లెక్కచేయని అధికారం గవర్నర్ జనరల్ కు ఉండటంవల్ల నెగ్గుకురాగలిగాయి. ఇది ఇండియా ప్రయోజనాలు ఇంగ్లాండు లాభాలకు పెట్టబడినవని దేశీయులు అభిప్రాయపడింది. మొదటి సారిగా రెండు దేశాల ఆర్థిక ప్రయోజనాల మధ్య బహిరంగంగా ఘర్షణ (clash) ఏర్పడింది.

ఈ తరువాత దిగుమతి సుంకాల ఇంకా తగ్గించడం లేదా తొలగించడం కొనసాగింది. 1882లో ఆయుధాలు, ఉప్పు మినహా అన్ని సరుకులమీద ఉన్న దిగుమతి సుంకాలన్ని రద్దు కావటంతో స్వేచ్ఛా వర్తకము పరిపూర్ణమయింది

దినసరిలోకి వస్తు సమృద్ధి. ఇంకొకటి

వినిమయ సాధనాల రేటు తగ్గించటం అనేది
కేవలం అలా తక్కువ సరకులకి జరిగింది.
ఏవో కొన్ని సరకుల మీద ఉన్న
వినిమయ సాధనాలు, ఇంకొకలాగ చెప్పాలంటే
అప్పటివరకు అవే సరకులపై ఎక్స్ ఛేంజ్ రేటు
విధించటం ద్వారా విలువ తగ్గించటం సాధించింది.

1894 వరకు స్వర్ణ విలువ పతనం వల్ల
అప్పటి నుంచే నిరంతరంగా కొనసాగింది.
లండన్లో వినిమయంగా ఉన్న కాలంలో 1870లో
Exchange రూపాయి మారక విలువ 2 షిల్లింగుల నుండి
1 షిల్లింగ్ 1 పెన్నీకి పడిపోయినది. ఇంకా
పతనం కొనసాగుతుందని తోచింది.
జర్మనీలో, లాటిన్ దేశాలలో వెండి
'డిమానిటైజేషన్' జరగటం వల్ల ఇది సంభవించింది.
బంగారంతో పోల్చుకుంటే వెండి విలువ పడిపోయింది.
ఇండియాలో 'స్టాండర్డ్ కరెన్సీ' (ప్రమాణ ద్రవ్యం) వెండి
కావటంతో, ఇండియాకు ఈ పరిణామం
బాగా దెబ్బ తీసింది. అదనపు ఆదాయాన్ని
సమకూర్చుకోవలసిన అవసరం రావటం వల్ల

ఏర్పడింది. దీనికి తోడు బర్లిన్‌లో ముప్పై(?),
వాణిజ్య ఒప్పందాలలో రష్యా జర్మనీ గార్డ్స్(?)
వైఖరి ఆలోచిరి(?) మార్పులను బాగా పెంచింది.
పైగా ప్రభుత్వం "ఇంధన(?) ధన నిధి" కి
~~చెల్లింపులు~~ వనరులు సమకూర్చవలసి వచ్చింది.
ఇవన్నీ భారత ప్రభుత్వ ఆర్థికాంశాలపై
ప్రతికూలమైన ప్రభావాన్ని చూపాయి. బడ్జెట్‌ను
బ్యాలన్స్ చేయటం కోసం ప్రభుత్వం
1894 లో 5% విలువ ఆధారిత సాధారణ
దిగుమతి సుంకాన్ని విధించక తప్పలేదు.
దీంతో నూలు దిగుమతులపై విధించే దిగుమతి
సుంకం గురించి వివాదం రాజుకుంది. మొదట
నూలు దిగుమతులు దిగుమతి సుంకం
మినహాయింపు జాబితాలో ఉన్నాయి కాని,
సంవత్సరం చివరికి ~~5%~~ నూలువస్త్రాలు,
నూలుదారం పై 5% దిగుమతి సుంకం
విధించబడింది. ప్రత్తి(?) దిగుమతులపై దిగుమతి
సుంకం విధించటంతో లాంకషైర్ గగ్గోలు పెట్టింది.
వారి [illegible] [illegible], ఇంగ్లాండులో

ఉష్ణోగ్రత తీవ్రతలను కూడా ఉష్ణోగ్రతల
సంవత్సరంగా కౌంటర్ బైలింగ్ ఎఫెక్ట్ సుమారు
5% పెరిగించబడింది. ఈ కాలంలో ఉష్ణ-
మాపకాలనాలు, విస్తరించి వస్తువుల పట్ల
మార్పులను వివరంగా చెప్పినారు.
ఇతర వాయువులను ఉష్ణోగ్రతలో రెండు
రెట్లను 3½ గ్రేడులకి 1896 లో
లెక్కించారు. మొదటి ప్రపంచ యుద్ధం
వరకు కాలం వరకు ఇదే పరిస్థితి
కనిపించింది. ఎందుకంటే యుద్ధ
ముఖ్యంగా ఎక్కువ అవసరానికి ప్రపంచ వ్యాప్తికి
తిరిగి ఉత్పాదనం కావలసి వచ్చింది కనుక -

SHORT ANSWERS

Q) "The battle of plassey was not a great battle but a great ~~betray~~ betrayal" (100 words)

Read in ఈ.నా. vol. 8

విధి నిర్ణాయక ప్లాసీ యుద్ధం పేరుకే యుద్ధం. మొత్తం మీద బూటకపు అంశాలు 29 మంది సైనికులను నష్టపోగా ~~నవాబు~~ బెంగాల్ నవాబైన సిరాజ్-ఉద్-దౌలా దాదాపు 500 మందిని కోల్పోయాడు. నవాబు యొక్క సైన్యంలో అధిక భాగానికి ప్రాతినిధ్యం వహించిన (విశ్వాస ఘాతకులైన) మీర్ జాఫర్, రాయ్ దుర్లబ్ లు నాయకత్వం వహించి, వారి పెద్ద సైన్యాలతో యుద్ధాన్ని చూస్తుండగా నిలబడి పోయారు. మీర్ మదన్ తనకు రాజభక్తితో నవాబు కోసం పోరాటం సాగించినప్పటికీ అవకాశాలు తేలికగా బ్రిటీష్ వారికి ~~అనుకూలంగా~~ అనుకూలంగా ఉండేవి. కానీ మీర్ జాఫర్, రాయ్ దుర్లబ్ మరికొంతమంది కుట్రదారులతో కలిసి సిరాజ్-ఉద్-దౌలాను పదభ్రష్టుణ్ణి చెయ్య తలచారు. ఫ్రెంచ్ వారు సిరాజ్-ఉద్-దౌలాను ఈ కుట్ర నుంచి బయటపడేసేందుకు ప్రోత్సహించారు. కాని మీర్జాఫర్, సిరాజ్-ఉద్-దౌలా మధ్య (వ్యత్యాసాలు) ఫ్రెంచ్ వారిని దూరంగా ఉంచేలా చేశాడు. అయితే ఈ కుట్ర నుంచి చివరకు

సిరాజ్-ఉద్-దౌలాకు ముఖ్యులైన
సమాచారం అందేసరికి, మీర్జాఫర్ సిరాజ్‌ని
హతమార్చి పూర్వపు మర్యాదలను స్థాపించి
నమ్మించటానికి సిరాజ్-ఉద్-దౌలా సంతృప్తి
చెందాడు. మీర్జాఫర్, రాయ్ దుర్లభ్ యుద్ధ
సామగ్రిని సిద్ధం చేసుకుంటూ ఉండటం వారి
ప్రణాళికలో ఒక భాగము.

మీర్ మదన్, మోహన్‌లాల్ నాయకులు
ఒక ఫ్రెంచ్ అధికారి నేతృత్వంలో
నవాబు సైన్యంలో ఒక చిన్న గ్రూపు
మాత్రమే వీరోచితంగా పోరాడారు. కాగా
మీర్జాఫర్ పోరాడక పోయినా, నవాబు
తన విజయం తథ్యమని అనిపించి
కొనసాగుతున్న పోరాటాన్ని ఆపాలని
సేనలను వెనుతిరగమని ఆజ్ఞ జారీ చేశాడు.
దీనికి మోహన్‌లాల్ అభ్యంతరం చెప్పగా
సిరాజ్, మీర్జాఫర్ వైపునకు చూడగా
నవ్వుతూ, మీర్జాఫర్ సేనలు
వెనుదిరగవలెనని తను ఇచ్చిన సలహా

లేనటు ఉద్యమమైనదిగా అనిపించనందున
బయటపడినాడు. మోహనలాల్
వెను విరగటంతో సైనికులు దైర్యాన్ని కోల్పోయి
వెంటనే యుద్ధం ఆపివేసి యుద్ధభూమినుండి
పరారయినాడు. స్వల్ప సమయంలోనే యుద్ధము
పూర్తిగా ముగిసినది. అతని సేన
ఈ విధంగా యుద్ధభూమిని వీడి పోవటం చూసి
సిరాజ్ ఉద్దౌలా ఆశ్చర్యపోయాడు. ఈ విధంగా
ప్లాసీ యుద్ధము, గొప్ప యుద్ధము అనుట
అటుంచి, అసలు యుద్ధమని చెప్పుటకే
వీలులేదు. నిజముగా అది ఒక గొప్ప
విశ్వాస ఘాతుకము లేదా ద్రోహము అని
చెప్పవచ్చు.

Q: After 1757 there grew up a State of Bengal which was a 'sponsored state' as well as "plundered State". comment (200 words)

A: 1765 లో ఈస్టిండియా కంపెనీకి "దివాని" అధికారము రావడంతో కంపెనీ చక్రవర్తి ద్వారా దివాన్ గా మారినది. అనగా రెవెన్యూ వసూలు చేయు అధికారము, పౌర న్యాయ పాలన అధికారము కంపెనీకి సిద్ధించినవి. నవాబు [illegible] ఒప్పందము ద్వారా కంపెనీ నామినీ గాను మహమ్మద్ రెజా ఖాన్ కు నిజామత్ (nizamat) అధికారములను దఖలు పరచినారు. అనగా సైన్యము ను ఆదేశించు అధికారము, క్రిమినల్ న్యాయ నిర్వహణాధికారములను దఖలు పరచినట్లైనది. అది మహమ్మద్ రెజా ఖాన్ ను నవాబునకు డిప్యూటీగా కూడా కంపెనీ నామినేట్ చేసింది. ఆ విధంగా మహమ్మద్ రెజా ఖాన్ కంపెనీ డిప్యూటీగా రెవెన్యూ వసూలు అధికారము, పౌర న్యాయ నిర్వహణాధికారము కలిగిఉండడమే గాక, నవాబు డిప్యూటీగా సైన్య నిర్వహణాధికారము, క్రిమినల్ న్యాయ నిర్వహణాధికారములను కూడ కలిగిఉన్నారు.

కాని నిజమైన మొత్తం పాలనం [illegible]
వాటిలోని అధికారాలు కంపెనీ చేతుల్లోనే ఉంటుంది
కనుక నవాబు దివాన్ గా నామినేట్ చేయబడిన
రెజా ఖాన్ యంత్రాంగం మొత్తం పరంగా
కంపెనీ యొక్క దివానుగా పని
చేయవలసి వుంటుంది. ఆ విధంగా బెంగాల్
ఒక స్పాన్సర్డ్ స్టేట్ అయినది. +
1757 అనంతరం అధికార నష్టాలయోర[illegible]
తో పాటుగా సైన్యాలను, నౌకాదళాలను
£ 4,00,000, సెలెక్ట్ కమిటీకి £ 150,000
ఇవ్వబడింది. క్లైవ్ కు ఒక్కరికే
సొమ్ము £ 80,000 నుంచి £ 50,000 వరకు
ఆ మొత్తం చెల్లించబడినది. క్లైవ్ కు
మొత్తం మీద £ 2,34,000 ముట్టినది. దీనికి తోడు
అతనికి లభించిన జాగీరు పై సాలుకు £ 30,000
ఆదాయం వచ్చేది. క్లైవ్ తన [illegible]
బహుమానాలతో పాటు అదనంగా £ 200,000
చెల్లిస్తాననే వాగ్దానం తో మీర్ కాసిమ్ కంపెనీ
మద్దతును పొందగలిగినాడు. నిజాం ముద్దౌలా
అదే క్లైవ్ కు వారి £ 139,000 చెల్లించవలసి
వచ్చింది. క్రమానుగా ఉండే వారికి నుంచి

బహుమానములు కూడ పుచ్చుకొన్నారు. ఇంతేకాక
కంపెనీ ఉద్యోగులు దస్తకేలు ఉచిత అనుమతులను
దుర్వినియోగపరచి, తమ ప్రైవేటు వర్తకానికి
వాడుకొని బెంగాలును కొల్లగొట్టారు.
~~ఈ విధంగా బెంగాల్ కొల్లగొట్టబడిన స్టేట్
అయినది.~~

Q. "Dalhousie changed the map of India with speed and thoroughness no campaign could equal" comment (200 words)

దీని సమాధానం కొరకు చూడు B.A. Guide 2nd year P.325

యుద్ధాల ద్వారా కాక, రాజ్య సంక్రమణ
సిద్ధాంతాన్ని అమలు పరచడం ద్వారా
డల్హౌసీ పెక్కు స్వదేశ సంస్థానములను బ్రిటిష్
సామ్రాజ్యంలో కలుపుకొని, భారతదేశ
చిత్రపటాన్ని పూర్తిగా మార్చివేశాడు.
సహజ వారసులు లేనటువంటి సంస్థానాధీశులు
చేసుకొన్న దత్తతను బ్రిటిష్ సామ్రాజ్యము
అంగీకరించని పక్షంలో, ఆ స్వదేశీ సంస్థానము
బ్రిటిష్ సామ్రాజ్యానికి సంక్రమిస్తుందనేది
రాజ్య సంక్రమణ సిద్ధాంతం. ఈ నిబంధనలను
రెండు రకాలుగా చెప్పబడినవి. ఇందులో

మొదటిది ఏమిటంటే దత్త స్వీకారాలను
సంప్రదాయాలు బద్ధంగా చట్టపరమైనదిగా
గుర్తించబడిన హిందూ స్వదేశీ సంస్థానాలకు
వర్తిస్తుంది. రెండవది ~~ఉద్దేశ విముక్తి~~ ఈ
ఈ సిద్ధాంతం బ్రిటిష్ సామ్రాజ్యంపై ఆధారపడిన
సంస్థానాలకే వర్తిస్తుంది కాని, స్వతంత్రంలో ఉన్న
ఏ సార్వభౌమ అధికారానికి లోబడని రాజ్యాలకు
వర్తించదు. ఆచరణలో ఈ రెండు రకాల
రాజ్యాలను గుర్తించడం అంత సులభం కాదు కాని
ఈ నియమం ఉండటంవల్ల ఈ సిద్ధాంతాన్ని
ఎంత తీవ్రంగా అమలుపరచినా అన్ని
హిందూ స్వదేశీ సంస్థానాలు బ్రిటిష్ సామ్రాజ్యంలో
కలుపుకోవటం కుదరదు. అయినప్పటికీ,
డల్హౌసీ ఈ సిద్ధాంతాన్ని ఎంతో వేగంగాను,
చతురతగాను ~~ఆచరణలో పెట్టి~~ అమలుపరచి అనతికాలంలోనే
పెక్కు రాజ్యాలను బ్రిటిష్ సామ్రాజ్యంలో
కలిపివేసినాడు. రాజ్యసంక్రమణ సిద్ధాంతం వల్ల
దెబ్బతిన్న రాజ్యాలలో సతారా, జైత్‌పూర్,
సంబల్‌పూర్, బఘాట్, ఉదయ్‌పూర్, ఝాన్సీ,
నాగపూర్ ముఖ్యమైనవి. వీటన్నిటి విషయంలో
బ్రిటిష్ సామ్రాజ్యంలో కలుపుకోవడం,

దత్తతు [illegible] సహాయ. అయితే

అవధ్ (ఓడ్) ను పరిపాలన సక్రమంగా

లేదన్న కారణాలతో ~~[illegible]~~ బ్రిటిష్

సామ్రాజ్యానికి కలిపివేశారు. కాని అవధ్ కు

రాజ్య సంక్రమణ సిద్ధాంతం వర్తింపజేయలేదు

దత్తతకి ఏ అధికారాలు సాధ్యపడ లేదు. అట్లే

పంజాబ్ లోని సిక్కుల్ని ఓడించి

తీసుకొని అదే విధంగా పంజాబ్ ను కూడా

~~[illegible]~~ బ్రిటిష్ సామ్రాజ్యానికి కలిపివేసినారు.

Q: Sir Charles Napier ~~said~~ said, "we have no right to seize Sind, yet we shall do so, and a very advantageous, useful, humane piece of rascality it will be" comment. (200 words)

P. 93

తె.అ. [illegible]

సింధ్ పాలకులైన అమీరులు, [illegible]

తంపనీతో స్నేహపూర్వక ఒప్పందాలను

కుదుర్చుకొని, ఆ ఒప్పందాలకు ఎంతో

నమ్మకంగా కట్టుబడి ఉన్నారు. బ్రిటిష్

[illegible], [illegible] తప్పనిసరిగా-

కల్పించిన అవకాశం చేసుకోవలసి వచ్చిన [illegible]-

సమయంలో బ్రిటిష్ కార్యకలాపములకు
అనువైనదేశమైన సింధ్ ను ఒక స్థావరముగా
వాడుకొనిచ్చారు. అప్పటి వారికి ప్రత్యేకం
ఇవ్వవలసినది పోయి, బ్రిటిష్ ప్రభుత్వం
వారిదేశమును కబళించివేసి, వారి జాతీయ
స్వాతంత్ర్యమునకు చరమగీతం పాడింది.
కంపెనీ తరఫున ఈ కార్యమును పూర్తిచేసిన
సర్ చార్లెస్ నాపియర్ వంటివాడే నిజాయితీగా
మాట్లాడితే సింధ్ ను ఆక్రమించుకొనుటకు
బ్రిటిష్ వారికి ఏ విధమైన హక్కు లేదని
~~[illegible]~~ వక్కాణించినాడు.

పెరుగుచున్న ఆంగ్లో-రష్యన్ వైరము
కారణముగా సింధ్ ఆక్రమణ బ్రిటిష్ వారికి
నిర్ణయాత్మకమైన (ప్రయోజనాన్ని) సమకూర్చు-
ఉంటుందని ఆశించబడింది. బ్రిటిష్ వారు,
రష్యా ఆఫ్ఘనిస్థాన్ నుండి గాని, పర్షియా
నుండి గాని ఇండియాపై దాడిచేస్తుందేమోనని
భయపడ్డారు. రష్యా దాడిని ఎదుర్కొనటానికి
బ్రిటిష్ వారు ఆఫ్ఘనిస్థాన్, పర్షియాలలో
తమ ప్రాబల్యము విస్తరింపజేయాలని

న్యాయబంధం కాదన్నారు. ఈ విధానమును బలవంతంగా ప్రజలపై రుద్దాలంటే సింధ్ లను అధీనంలోకి తెచ్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని భావించారు. వాణిజ్యపరంగా కూడా బ్రిటిష్ వారు లబ్ధి పొందే అవకాశం వుంది. చార్లెస్ నేపియర్ ననుసరించి సింధ్ ఆక్రమణ ప్రయోజనాత్మకమైన, ఉపయోగకరమైన నీతిబాహ్యమైన పని. సింధ్ అమీరులు అనాగరికులని, నియంతలని, నిరంకుశులని, సింధ్ ప్రజల పాలిట శాపము వంటి వారని, నాగరికతలో సాగిన బ్రిటిష్ ప్రభుత్వము నీడ క్రింద సింధ్ ప్రజలు సుఖసంతోషాలతో ప్రగతి బాటను పయనించగలరని భావించారు. సింధ్ ఆక్రమణ ఎంత త్వరగా జరిగితే, బ్రిటిష్ వారికి, సింధ్ ప్రజలకు అంత మంచిదని భావించారు. ప్రస్తుతం అనేది సుస్థిర పాలనను, బాధలను తొలగించి ఇంకా కొనసాగిస్తుంది. కాని యుద్ధం ద్వారా కంపెనీ విజయం నూతన శతం వెలుగును త్వరగా తెస్తుందని తలపోశారు. కనుక మానవత దృక్పథం అనుసరించి నీతిబాహ్యమైన చర్యను ఉసికొలిపినది.

Q: "The permanent system of Bengal, though initiated with best of intentions, was a sadly blundering affair" comment in 200 words.

జ: బెంగాల్ లో శాశ్వత శిస్తు విధానము
ఎన్నో మంచి ఉద్దేశాలతో ప్రవేశ పెట్టబడినది.
కార్న్ వాలిస్. ఇందులో చట్టపరమైన భూమి ఎంత పండితే
అంత రైతుల నుండి పంట తీసుకొని
ప్రభుత్వానికి స్థిరమైన శిస్తు నుండి రైతులను
రక్షించుటకు ఉద్దేశింపబడింది. వ్యవసాయమును
విస్తృత పరచి అభివృద్ధి పరచుటకు కూడా
ఉద్దేశింపబడినది. రాబోయే సంవత్సరానికి శిస్తు
ఎంత ఉంటుంది, శిస్తు వసూలు ఎవరు చేస్తారు
అనే విషయాలు రైతులకు గాని, జమీందారులకు గాని
తెలియక పోవటంతో వారు వ్యవసాయమును
పెంపొందించుటకు ఎటువంటి కృషి చేసేవారు
కాదు. నిర్ణీత కాలానికి ప్రభుత్వానికి శిస్తు చెల్లించు
జమీందారులకు అన్ని హక్కులు, భూములలో
పని చేయుటకు, తద్వారా ఒక నిర్దిష్టమైన
స్థిరమైన ఆదాయము పొందుటకు వీలు కల్పించింది.

కానీ ఈ శాశ్వత విధానము ఒక విచారకరమైన
పొరపాటుగా పరిణమించింది. భూముల పై
శాశ్వత ఈ విధానము వల్ల భూమి స్వేచ్ఛగా
అమ్మటానికి, కొనటానికి వీలయ్యే వస్తువుగా
మారిపోయి, దేశములోని భూ వ్యవస్థలో
ఒక సమూలమైన మార్పు చోటుచేసుకుంది.
ఇంతవరకు గ్రామీణ ప్రాంతాల స్థిరత్వము,
నిరంతరత తుడిచి పెట్టబడినాయి. దీనికి
గ్రామీణ సమాజం యొక్క మొత్తం నిర్మాణము
చీలిపోవటం ప్రారంభించింది. మొదటగా
శిస్తు నిర్ణయము అధికంగా చేయబడటం వల్ల
శిస్తు రేట్లు చాలా ఎక్కువగా నిర్ణయింపబడెను.
ఈ కారణంగా 1794 - 1807 ల మధ్య జమీందారీ
భూములలో దాదాపు సగం భూముల
అమ్మకానికి పెట్టబడె. పైగా భూమి మీద
గల యాజమాన్య హక్కులను కోల్పోవలసి
వచ్చింది. ఈ పద్ధతి వల్ల పాత జమీందారులు
బాగా నష్ట పోయారు. జమీందారులు [illegible]
[illegible] చేశారు. శాశ్వత శిస్తు విధానం వల్ల
భవిష్యత్తులో ప్రభుత్వము ఆదాయమును

పెంచుకొని ① వివరాలను లోపల చేయవలసి వచ్చినది.

Q: "The British Raj had a deeply racist aspect and it ultimately existed to protect colonial exploitation" comment in 200 words

① తెల్లవాడి పై దేవుడు వేసిన భారం ② ఉన్నతోద్యోగాలు వారికే పరిమితం ③ వాటిని అమలు చేసే ప్రయత్నంలో భారతీయ పాశ్చాత్యీకరణ [illegible]

A: బ్రిటిష్ పాలన జాతి వివక్షతో కూడి ఉండినది.

సైనిక తరలింపు — [illegible]. ఉన్నతోద్యోగాల [illegible] — సంపద తరలింపు

ఇండియా ప్రజల రంగు, మతం, ప్రాంతం, వర్గాల భేదంతో సంబంధం లేకుండా, భారతీయుల వ్యవహరించిన తీరు అత్యధిక ఆంగ్లేయులు జాతి వివక్షను ప్రదర్శించేవారు. భారతీయులను తక్కువ వారిగా చూసేవారు. ④ సివిల్ సర్వీస్ ఉద్యోగాలలో ముఖ్యమైన పదవులు భారతీయులకు ఇవ్వబడేవి కావు. ఒక భారతీయునికి, ఒక ఆంగ్లేయునికి వివాదము వచ్చినపుడు, ⑤ న్యాయస్థానంలో ఆంగ్లేయుని పక్షపాతం ఘోరంగా ప్రదర్శించేవారు, న్యాయస్థానంలో జాతి వివక్ష [illegible] ఒక ఆంగ్లేయుడు చెప్పే సాక్ష్యమునకు ఇచ్చే విలువ వందమంది భారతీయులు సాక్ష్యము చెప్పినను ఇచ్చేది కాదు. ఈ పరిస్థితి నిలువరించి

ఇంగ్లీషు వ్యక్తికి ఇంతటి అధికారాన్ని కట్టబెట్టింది. అయితే పైవన్నీ ఒకే ఉద్దేశ్యంతో పరిమితమైన లక్ష్యాలతో భారతీయుల్ని ప్రోత్సహించేది కాదు. ఆరోజు చాలా సందర్భాల్లో ఉదారవాదుల ప్రయోజనాలు నెరవేర్చేవిగాని భారతీయులు ప్రయోజనం పొందేందుకు ఉద్దేశింపబడినవి కాదు.

'it' racist policy & British Raj ప్రతిబింబం కాదు.

ఈ వాణిజ్యము, పరిశ్రమలు, పెట్టుబడుల విధానం భారతదేశాన్ని వలస ఆర్థిక వ్యవస్థగా స్థిరం చేసి దోపిడీకి రక్షణ కల్పించడానికి బ్రిటీష్ ప్రభుత్వమున్నది. బ్రిటీష్ ఆర్థిక వ్యవస్థకు భారత ఆర్థిక వ్యవస్థ దాసోహమునకు సిద్ధం చేశారు. ఇండియాను ఇంగ్లాండులోని పరిశ్రమలకు ముడిసరుకుల సరఫరా చేసే దేశంగాను, ఇంగ్లాండులో పారిశ్రామిక ఉత్పత్తులను అమ్మే మార్కెట్టుగాను మార్చివేశారు. 1813 తర్వాత బ్రిటీష్ వారు ప్రవేశపెట్టిన పరిమితమైన (బ్రిటీష్ ఉత్పత్తులు ఇండియాలో దిగుమతి చేసేందుకు వీలుగా) స్వేచ్ఛా వర్తకాన్ని ఇండియాలో నెలకొల్పారు. ఫలితంగా

ఇండియా పుస్తకాల పరిశ్రమలు నాశనమైనవి.
ఒక వైపు భూమి శిస్తును విపరీతంగా
పెంచారే గాని, వ్యవసాయాభివృద్ధికి చేసిన
కృషి దాదాపు ఏమీ లేదు. వీటన్నిటి కారణంగా
భారతీయులు పేదరికంలో కూరుకుపోయారు.

Q: The new attitude of caution and conservatism can be detected in almost every sphere of British activity in India after the Revolt of 1857. comment in 200 words.

A: 1857 తర్వాత బ్రిటిష్ పాలకుల విధానాలలో
చేపట్టిన మార్పులకు ఈ స్టేట్‌మెంట్ (వాక్యం) బాగా వర్తిస్తాయి. (1) సైన్యంలో బ్రిటిష్
సైనికుల వాటాను పెంచడం, (2) ఫిరంగులను
వారి కోసం రిజర్వ్ చేసి ఉంచడం, సామాజికంగా,
మతపరంగా చూసినప్పుడు విశ్వసనీయ గ్రూపుల
సిపాయిలను (3) తటస్థీకరించి ఒక వర్గంవారి
ప్రత్యేకమైన ఐక్యతలేర్పడకుండా చేయడం
మొదలైనవి జాగ్రత్తతో కూడిన వైఖరికి

సిద్ధాంతాలు. స్వదేశీ సంస్థానాల వంశాలను
భవిష్యత్తులో స్థిరత్వాన్ని గ్యారంటీ ఇవ్వడం అనే
విధానాన్ని అవలంబించడానికి ఈ కాలపు
పైపైకి కారణాలు. దీని ఫలితంగా బ్రిటిష్
రాజ్ పాలన సాధారణ ప్రజల ప్రయోజనాలకంటే,
శక్తివంతమైన స్వదేశీ సంస్థానాల
ప్రయోజనాలను పెద్దపీట వేస్తుందని అవగత-
-మైంది. ఈ విధంగా సామాన్య ప్రజల
సంక్షేమాన్ని, స్వదేశీ సంస్థానాల రాజవంశాల,
భూస్వాముల, కులీనుల స్వార్థ ప్రయోజనాల
మధ్య ~~కలిపి చూసినట్లయితే~~ విభజించి
చూసినట్లు స్పష్టమైనది. ఈ కారణంగా
~~[illegible]~~ ఇండియన్ రాజ్యాల రాజుల నిరంకుశత్వం
పెరిగిపోవటమే కాదు, వారు తమ సొంత
ప్రజలకు వ్యతిరేకంగా బ్రిటిష్ వారికి సహాయ-
-కారం జరిగింది. ~~ఈ విధాన~~ బ్రిటిష్
-వారి ఈ విధానంలో ఇంకా ~~[illegible]~~ కోణం
ఏమిటంటే ~~[illegible]~~ భారత దేశంలోని హిందువులు,
ముస్లిముల మధ్య అంతరాన్ని (3) కావాలని పెంచే

ప్రాముఖ్యం చేయడం. ~~ఉదారవాద సాంఘిక~~
~~సాంఘిక~~ బ్రిటిష్ ప్రభుత్వం ఉదారవాద
సాంఘిక చట్టాలని చేపట్టకపోవడం,
ప్రజల మతపరమైన సాంప్రదాయాలలో
జోక్యం చేసుకోకపోవడం కూడ వారి
జాగ్రత్త వైఖరి వల్లే జరిగింది. అయితే
దీనివల్ల సంప్రదాయవాదులకు బలం
లభించినట్లు అయింది ~~సనా~~ హిందూ సనాతనవాదులు
తిరిగి బలం పుంజుకున్నారు. వారు ఆంగ్ల
విద్యా వ్యాప్తిని అడ్డగించేందుకు ప్రయత్నించారు.
ఆధునిక విద్యావ్యాప్తికి స్థానికులను ఉద్యోగాలివ్వడా-
-నికి అభ్యంతరం చెప్పే సర్కులర్ (1859) ను
బట్టి సంప్రదాయవాదుల ఒత్తిడి ఎంతటిదో
విధానం మనకు అర్థం అవుతుంది.

Q: "By certain of his actions Clive had marred both the glory and usefulness of his work" comment in 200 words.

A: ధనం పట్ల పేరాశగల క్లైవ్ మీర్జాఫర్ ఇచ్చిన భారీ మొత్తాలను స్వీకరించాడు. కాగా బహుమానాలు స్వీకరించరాదని (ముఖ్యంగా స్వదేశ్య రాజ్యానికి చెందిన రాజు దగ్గరనుండి) కంపెనీ నిబంధన ఏదీ లేదని వాదించాడు. కానీ మీర్జాఫర్ ఏ విధంగా చూసినను స్వతంత్ర పాలకుడు కాదు. అలాగే అందించిన భారీ మొత్తాలు ఏ విధంగా చూసినను బహుమానాలు అని చెప్పటానికి వీలులేదు. అసలైనవి, లంచాలు-లేదా ముడుపులు, ఒక ప్రావిన్స్ ను అమ్మటం అనే భావనలు [illegible] ఉన్నా. నేరపూరితమైన ఆశించిన ఉన్నా. ఆ కాలంనాటి ఆనవాయితీ ప్రమాణాల దృష్ట్యా చూసినప్పుడు ఇది "చెడు" (evil) కాదని అనవచ్చునేమో కాని, ఇది చెడు సాంప్రదాయాలకి నాంది ప్రస్తావన అయింది. ఇట్టి భారీ మొత్తాలను స్వీకరించటం [illegible],

మీర్జాఫర్ వనరులు లాగి
పోయి, బెంగాల్లో ఏర్పడిన దుష్పరిణామాలకు
కారణమైంది.

మీర్జాఫర్ తనను నవాబును చేసిన క్లైవ్‌కు
మొగల్ చక్రవర్తి నుండి ఓమ్రా (Omrah)
బిరుదమును వచ్చునట్లు చేసాడు.
ఇండియాలో స్థానిక వ్యక్తికి ఎవరికైనా ఈ బిరుదు
ఇచ్చినట్లైతే జాగీరు కూడా ఇవ్వడం కద్దు.
కాని క్లైవ్ విషయంలో ఇది కేవలము
గౌరవార్థము ఇచ్చిన బిరుదు. కాని క్లైవ్ నవాబు
యొక్క ఆర్థిక మంత్రికి వ్రాసిన లేఖలో తనకు జాగీరు
ఇవ్వాకనే వస్తే ఓమ్రా బిరుదము ఇచ్చినట్లు
పేర్కొన్నాడు. దీనిలో క్లైవ్ అంతర్యమును
గ్రహించిన నవాబు కలకత్తా దక్షిణానగల
భూములకు తనకు కంపెనీ వారు చెల్లించే
£ 30,000 బాడుగను క్లైవ్‌కు ప్రతి సంవత్సరము
చెల్లించే ఏర్పాటు చేసినాడు. దీనిలో
సాంకేతిక పరమైన చట్టవిరుద్ధము లేనప్పటికి
క్లైవ్ యొక్క లౌక్యము మానని
అనుమానము కలిగించక మానదు. కంపెనీ

సేవకుడైన వైశ్యు, జాగీరులను ఆంగ్లీకరించుకొని,
వైద్యులుగాను వ్యాపారులుగా కూడా
~~[illegible]~~ కంపెనీకి భూస్వాములుగా కూడా
మారినారు. ఈ పరిస్థితి చక్రవర్తులను
కాకపోయినను అటువంటి సంబంధమైనవి.
వీరందరిని దృష్టిలో ఉంచుకొని
P.E. రాబర్ట్స్ వైన ఆదర్శ రాజ్య చక్రవర్తి,
అంతటి కీర్తి, అంతటి చెందిన మొఘలు
పతనమైన మొఘలు చెప్పినట్లు వ్రాసినారు.

Q: "The British Indian State experienced the 'wind of change' with the arrival of Lord William Bentinck" comment in 250 words

A: అధికారంలోకి వచ్చిన విలియం బెంటింక్
నూతన ఆలోచనా విధానాలను తీసుకుని వచ్చినాడు.
అంతేకాక భారతీయ విధానములను సంస్కరించి
పాశ్చాత్య నూతన కల్పనలతో కూడిన మార్పులను ఇచ్చాడు.
(1) అప్పటి వరకు కోర్టులలో పార్శీ భాషయే ఉండేది
స్థానిక భాషలను, ఆంగ్ల భాషను కోర్టులలో పార్శీకి
బదులుగా ప్రవేశపెట్టడం ప్రారంభించాడు.
(2) భారతీయ జడ్జిల వేతనాలు, అధికారాలు, హోదాలు

పెంచాడు. తరువాత 1829 లో సతీసహగమనాన్ని (3) నిషేధించినాడు. థగ్గులను (4) దారిదోపిడి దొంగలను అణచివేసినాడు. బెంగాల్‌లోని సాగర్ (Saugar) ద్వీపంలో పిల్లలను (5) బలి ఇచ్చే కర్మకాండను ఆపివేయించినాడు. శిశుహత్యలను (6) నిరసించినాడు. ఈ చర్యలన్నీ భారతీయుల సాంఘిక, మత ఆచారాలలో తీవ్రంగా జోక్యం చేసుకున్నట్టు వంటివే. (బ్రిటిష్ పరిపాలకులు ఇవి ఒక నూతన వైఖరిని చాటిచెప్పాయి. సార్వజనీన-మైన నైతిక చట్టము ముందు మతాచారములు నిలువజాలవని బెంటింక్ నిరూపించినాడు. అభ్యాసము, విద్యలను (7) ప్రోత్సహించే విధానాన్ని చేపట్టాడు. 1813 (8) చార్టర్ చట్టము ప్రకారం కేటాయించిన మొత్తం పాశ్చాత్య విజ్ఞానము వ్యాప్తి తెలిపే విద్యకే కావాలని, ఇంగ్లీషు బోధనా భాషగా ఉండాలని నిర్ణయించి ఒక నూతన శకాన్ని శ్రీకారం చుట్టాడు. ఈ చర్యలన్నింటితో పాటు సరకుల రవాణాపై (9) విధించే సుంకాలను (transit duties) రద్దు చేయటం, ఆవిరి శక్తితో (10) రవాణాను ప్రయోగించటం, కాఫీ, తేయాకు (11) పంటల పెంపకాన్ని, ఇనుము, బొగ్గు (12) గనుల త్రవ్వకం ప్రారంభించటం, రోడ్ల (13) నిర్మాణం, ప్రైవేట్ (14) ప్రాజెక్టులు, సాగునీటి (15) కాలువలను చేపట్టటం. ఇండియన్ సైన్యంలో కొరడా దెబ్బల శిక్షను నిషేధించటం (16)

మొదటైన వర్గాల కారణంగా బ్రిటిష్ ఇండియాను సామ్రాజ్యమును చవిచూసింది.

Q: "The relations of the Native States, however conducted, are essentially, relations with the British Crown and not with the Indian Government" comment in 200 words.

జ: స్వదేశీ సంస్థానాల సంబంధాలు ప్రత్యక్షంగా బ్రిటిష్ రాజ్యాంగంతో సంబంధాలే. ~~అ~~ నాటిన సంబంధం నెమ్మదిగాను, క్రమక్రమంగాను మార్పుచెందుతుంది. ఇది పాక్షికంగా వివిధ ధోరణుల వల్లను, పాక్షికంగా కాలంలో ఉన్న విధానాల వల్ల సాంకేతికాల వల్ల ఏర్పడింది. * విక్టోరియా మహారాణి ఇండియాకు సామ్రాజ్ఞి బిరుదు ధరించిన 1876 చట్టములో ఈ విధానమే ప్రత్యేకంగా వివరించబడటం మనకు ప్రకటం అవుతుంది. ఈ చట్టం అనుసరించి భారతదేశ రాజులు (స్వదేశీ సంస్థానాలు) బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా మార్పుచెందింది. ఈ సంస్థానాల పాలకులు, రాజులు అప్పటినుండి బ్రిటిష్ సార్వభౌమాధి కారాలకు భృత్యులుగా (vassals) గా పరిగణించబడ్డారు.

sovereign (సార్వభౌమాధికారం) భారత రాష్ట్రాల suzerain (అధిపతి) అయినది. 1881 లో మైసూరు సంస్థానము దాని భారతీయ పాలకునకు తిరిగి అందచేసినపుడు అప్పగించబడిన పరంగా బదలాయింపు పత్రం (Instrument of Transfer) లో నూతన స్థితి స్పష్టముగా వెల్లడించబడినది. బ్రిటిష్ రాణికి ~~మైసూర్ పాలకుల~~ ఉన్నతాధికారానికి (1) మైసూర్ పాలకులు రాణికి లోబడి ఉండాలి. మైసూరు (2) ప్రభుత్వము, పరిపాలనా వ్యవహారాలలో బ్రిటిష్ వారికి సహకరించవలెను. భారత రాష్ట్రాలలో (3) ఏ వారసత్వమైనా బ్రిటిష్ ప్రభుత్వం ఆమోదించనిదే చెల్లదు. అవసరమైన ప్రతి స్వదేశీ సంస్థానముల (4) యొక్క అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకునే హక్కు బ్రిటిష్ ప్రభుత్వానికి ఉండునని స్పష్టపరచబడింది. (5) ఇది సంస్థానములలో సత్పరిపాలన కొరకే ఉద్దేశించబడినది. బ్రిటిష్ రాజ్యాధికారం (6) క్రింద రాష్ట్రాలు (స్వదేశీ సంస్థానాలు) రాజభక్తి కలిగి ఉండటమే కాక, (7) పరిపాలనలో ఉన్నత స్థాయిని నిర్వహించవలసి ఉంటుంది. అట్లు నిర్వహించని యెడల, (8) బ్రిటిష్ ప్రభుత్వము జోక్యం కల్పించుకొనే అధికారం ఉంది.

సంస్థానాల పాలకులు ఎంతో విశ్వాసపాత్రు-
లనే భావన, బ్రిటిష్ ప్రయోజనాలను కాపాడటంలో
సంస్థాన పాలకులు బాగా ఉపకరిస్తారనే భావన
ఆంగ్ల రాజకీయవేత్తలలో, అధికారులలో నాటుకుంది.
1858లో వెలువడిన విక్టోరియా రాణి అధికార
ప్రకటనలో స్పష్టంగా వ్యక్తం అయింది. సంస్థానాధీశుల
హక్కులు, గౌరవాలు, మర్యాదలు కాపాడటం
ఎంతో అవసరం అని, రాణి ప్రకటనలో వివరించడం
జరిగింది. ఆక్ట్ ఫర్ బెటర్ గవర్నమెంట్ ఆఫ్
ఇండియా 1858లోనే అమలులోకి వచ్చింది. దీనిలో
విక్టోరియా రాణి ప్రకటనకు అధికార రూపం వచ్చింది.
సంస్థాన ప్రభువులతో ఈస్టిండియా కంపెనీ
చేసుకున్న సంధులన్నింటిని, బ్రిటిష్
రాజకుటుంబం గౌరవిస్తుందని చట్టంలో ఉన్నది.
బ్రిటిష్ రాజ్య విస్తరణ పూర్తయినప్పటి నుండి,
సంస్థానాలు ప్రత్యేక ప్రతిపత్తిగల భాగాలుగా
మనడం ప్రారంభించాయి. లార్డ్ కానింగ్
ఈ విధానాన్ని ఇంకా కొంచెం ముందుకు
తీసుకెళ్లాడు. 1860లో అతడు, స్వదేశీ

సంస్థానాధీశులకు దత్తు తీసుకొనే హక్కును కల్పించాలని సూచించగా, దానికి ఇండియా రాజ్య కార్యదర్శి (Secretary of State for India) ఆమోదం లభించింది. దానితో సంస్థానాలలో నెలకొన్న భయాందోళనలు పోయి, వారి పాలకులు బ్రిటిష్ సార్వభౌమత్వాన్ని సంతోషంగా స్వీకరించారు. ఈ విధంగా సంస్థానాలు స్వతంత్ర ప్రతిపత్తిగల భాగాలుగా, బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్భాగాలయ్యాయి.

భారత ప్రభుత్వానికి, సంస్థానాలకు మధ్య సంబంధాలను పరిశీలిస్తే, 19వ శతాబ్దం చివరవరకు, సంస్థానాల పాలకులు భారత ప్రభుత్వ వర్గాలను సమర్థించటంలో ప్రభుత్వానికి సుముఖంగానే ఉండేవారు. వారు బ్రిటిష్ రాజ్య నియమ విధానం వల్ల ఇబ్బందులు పడుతుండేవారు. ఆ తర్వాత వచ్చిన పెరుగుతున్న జాతీయవాదాన్ని గ్రహించి, తిరిగా భారత ప్రభుత్వం పట్ల సుముఖంగా ఉన్నారు.

Q: "No native state should be left to exist in India which is not upheld by the British power or the political conduct of which is not under its absolute control" 200 words

Read vol. 4 p. 163 for this

మొగల్ సామ్రాజ్య పతనానంతరం, చిన్నచిన్న స్వదేశీ సంస్థానాల ఆవిర్భావాలు, యూరోపియన్ వ్యాపారకంపెనీ విస్తరిస్తున్న బ్రిటిష్ సామ్రాజ్యవాదం ప్రారంభం చేసింది. మారుతున్న రాజకీయ పరిస్థితులు, గవర్నర్-జనరల్ల యొక్క వ్యక్తిగత అభిప్రాయాలు, ఆకలికి అనుగుణంగా, ~~సంస్థానాల~~ కంపెనీ ప్రభుత్వంతో స్వదేశీ సంస్థానాల సంబంధాలు మారుతూ వచ్చాయి. లార్డ్ వెల్లస్లీ ప్రవేశపెట్టిన సహాయక సంధులు (subsidiary alliances) ద్వారా స్వదేశీ సంస్థానాలపై (బ్రిటిష్) ఆధిపత్యం నెలకొల్పడానికి ప్రయత్నం చేశారు. ఈ సంధులన్నీ సమానత్వం ప్రాతిపదికన కుదుర్చుకోబడ్డాయి. కానీ సమానత్వం, పరస్పర విశ్వాసం ప్రాతిపదికగా చేసుకోబడిన ఈ సంధులను లార్డ్ హేస్టింగ్స్, సంస్థానాలు బ్రిటిష్ క్రింద సహకరించు కావాలన్నట్లు

రూపాంతరం చెందింది, ఆయుధ్ధములు గాని, [illegible]

ఇతర రాజ్యాలతో ఒప్పందములను చేసుకొను

[illegible] - కానియ్యక, ఆయుధ్ధములు గాని యింటలిగాని

స్థాయిలో సార్వభౌమాధికారమును స్వదేశీ

రాజ్యములు (ప్రిన్సిలీ స్టేట్స్) కంపెనీ ప్రభుత్వానికి

ధారాదత్తము చేసేట్లు చేసి బ్రిటిష్ సర్వసమున్నతత్వమును

స్థాపించినాడు. ఈ సంస్థానాల ఆంతరంగిక

విషయాలలో తన సార్వభౌమత్వాన్ని లాంఛనంగా

నిలుపుకొనిన్ని [illegible] వినిపించినను, ఆచరణలో

ఇంగ్లీష్ రెసిడెంటులు (English Residents)

తరచు ఆంతరంగిక విషయాలలో జోక్యం

చేసుకొనేవారు. సర్వసమున్నతత్వమునను,

సామ్రాజ్యవాదమునకు వ్యాప్తిని ఉండి వెనక్కున

ఉండేది. [illegible] ప్రత్యానికి [illegible] ఉక్రమము

విధానాన్ని తీవ్ర స్థాయిలో అమలు పరిచాడు.

సంతాన ఔరసులు కలుగకనుండిన రాజుల

రాజ్యాలను విస్తరించే పద్ధతి ఆయుధం,

వాణిజ్యం విస్తరించే ఆయుధం, దేశీయ వస్తు

పెంపుదలకు [illegible] నయం అనే [illegible] లతో

కంపెనీ ప్రభుత్వము ఈ ఆశయాలను విధానాన్ని చేపట్టినది.

Q: 1813 ~~-~~ 1858 ల మధ్య భారతదేశ రాజ్యాలపట్ల ఈ ప్రభుత్వం policy of Subordinate isolation ను పాటించినది" చర్చించుము

or

"The British policy towards the princely states ~~between~~ in 1813-1858 was one of "isolation and non-interference tempered by annexation" comment 200 words.

A: 1813-1858 మధ్య కాలంలో కంపెనీ ~~[illegible]~~ భారత రాజ్యాలు లేనట్టి సహకార సంధులను కుదుర్చుకొనేటట్లు చేసి, అన్ని రాజ్యాలను లేదా లొంగదీసుకొనేట్లు చేసింది. భారతదేశంలో కంపెనీ సర్వసత్తాకత్వము కలిగియున్నదని అన్ని రాజ్యాలు అంగీకరించేటట్లు చేసింది. ఈ సహకార సంధికి ఒప్పుకొనిన సంస్థానాధీశులు కంపెనీ ఆంగ్ల సైన్యాలను తమ రాజ్యాలలో పెట్టుకొని, వాటికి అయ్యే ఖర్చులు భరించవలె. వీరు అందుకు లేనిచో ఆదాయాలు వచ్చే ప్రాంతాలను ఆంగ్లేయులకు ఇవ్వవలె. ఈ సైన్యం సంస్థానంలోని అంతః కలహాలను

అమలుచేయటానికి, ఆ సంస్థానంపై ఇతరుల దాడులను అప్పుడప్పుడు దానికి ఉపయోగించటం అవుతుంది.

(3) ఇతర సంస్థానాలతో వారికిగల వ్యవహారాలన్నింటిని ఆంగ్లేయుల మధ్యవర్తిత్వంలో వారి సలహాలననుసరించి పరిష్కరించుకోవలె. వారు లేకుండా ఇంకెవ్వరు ఆంగ్లేయులను తప్ప (4) ఇతర విదేశీయులను ఉద్యోగాలలో పెట్టుకోవడం కాని, వారితో సంబంధం పెట్టుకోవడం కాని కూడదు. ఆంగ్లేయుల (5) మిత్రులను తమ మిత్రులుగాను, వారి శత్రువులను తమ శత్రువులుగాను పరిగణించాలి. (6) రక్షణ పొందిన సంస్థానాలలో ఆంగ్ల అధికారి (English Resident)ని విధిగా ఉంచుకొనవలె. సంస్థానాధీశులు షరతులను పాటిస్తున్నారో లేదో చూడటం అతని కర్తవ్యం. ఈ షరతులను అంగీకరించిన సంస్థానాల ప్రాదేశిక సమగ్రతను కాపాడుతూ, వారికి శత్రుభయం లేకుండా కంపెనీ ప్రభుత్వం రక్షిస్తుంది.

లార్డ్ హేస్టింగ్స్ [1813-1823] మధ్య ఇండియాలో 145 రాజ్యాలను, కథియావార్‌లో 145 రాజ్యాలను, రాజపుత్ర ప్రాంతంలో 20 రాజ్యాలను సహాయక సంధి వ్యవస్థలోనికి తీసుకొచ్చారు. అయితే సంస్థానాలు స్వతంత్రంగా లేకుండా పోయింది, విడివిడిగా ఉండే విధానాలను

ప్రకటించినాడు కాని సంస్థానాలను ఆక్రమించుటానికి
వ్యతిరేకి. దాని అంతట తరువాత వచ్చినవారు
ఆఫ్ఘన్‌తో ఏకీభవించక, సింధ్, పంజాబ్,
అయోధ్య మరియు ఇతర చిన్న రాజ్యాలను
ఆక్రమించినాడు.

1833 చార్టర్ చట్టం ప్రకారం, కంపెనీ
వ్యాపార కార్యకలాపాలను కట్టిపెట్టి, రాజకీయ
బాధ్యతలకు ఉంచుకున్నది. సంస్థానాలలో
వారసత్వము కంపెనీ అనుమతితోనే
జరగాలనే పద్ధతిని అమలులోనికి
తీసుకొని వచ్చినది. 1834లో బోర్డ్ ఆఫ్ డైరక్టర్సు
అకృత, దివాలాతీసిన ప్రభుత్వ ఆక్రమణలను
చేపట్టమని మార్గదర్శకాలను జారీ చేశారు.
రాజ్య విస్తరణ కార్యక్రమం డల్హౌసీ కాలంలో
గరిష్ట వేగం పుంజుకుంది. రాజ్య సంక్రమణ సిద్ధాంతాన్ని
అనుసరించి, అతడు సతారా, ఝాన్సీ, సంబాల్పూర్,
భగత్ మొదలగు రాజ్యాలను ఆక్రమించాడు.
దుష్పరిపాలన సాకు చూపించి అయోధ్యను 1856 లో
కంపెనీ రాజ్యంలో విలీనం చేశాడు.

Ring Fence policy 1757 – 1813 see next page 53

Ring Fence policy (1757-1813) with Indian States: 1757-1813 మధ్య కాలంలో ఆంగ్లేయులు సామ్రాజ్యవాదంలో భాగంగా రింగ్-ఫెన్స్ (ring-fence) లో ఉండటానికి ప్రయత్నించారు. ఆ పరిధిలోని సంస్థానాధీశులతో సంబంధాలు పెట్టుకొన్నారు. ఆ సమయములోనే ఇంగ్లీషువారు కంపెనీ బాగా బలపడలేదు. అటు స్వదేశీ సంస్థానాల అంతరంగిక విషయాలలో జోక్యం చేసుకోలేదు. సంస్థానాలను కూడా తమకు కావలసిన శక్తిగాని, వనరులు గాని లేవు. అటు ఇంకా ఇండియాలో ఉన్న శక్తివంతమైన శత్రువులతో పోరాటం సాధ్యం కాదు. మరాఠాలు, ఫ్రెంచి, నిజాము, మైసూరు సుల్తాన్ ఇతర శత్రువులు. ఈ పరిస్థితుల కారణంగా కంపెనీ గవర్నర్ ఏదైనా స్వదేశీ సంస్థానంతో ఏదైనా ఒప్పందం కుదుర్చుకోవాలని వస్తే, అది సమానత్వం (equality), పరస్పర ప్రయోజనం (reciprocity) పై కుదుర్చుకొనేది.

మొదట్లో కంపెనీ స్వదేశీ సంస్థానాల వ్యవహారాలలో జోక్యం కల్పించుకోని విధానాన్ని

పాటించింది. 1784 పిట్స్ ఇండియా చట్టంలో ~~స్వదేశీ సంస్థానాల~~ ఇంగ్లాండ్ ప్రభుత్వం, ఇండియాలోని కంపెనీ అధికారులను స్వదేశీ సంస్థానాల అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవడాన్ని అంగీకరించదని పేర్కొనబడింది. అయితే కొన్ని సందర్భాలలో కంపెనీ, స్వదేశీ సంస్థానాల విషయాలలో జోక్యం చేసుకోవలసి వచ్చింది. ఉదాహరణకు వారన్ హేస్టింగ్స్ మొదటి మరాఠా యుద్ధం, రెండో మైసూర్ యుద్ధం చేశారు. కారన్‌వాలీస్ మూడవ మైసూర్ యుద్ధం చేసి మైసూరులో అర్ధ భాగాన్ని కలిపివేసాడు. వెల్లస్లీ నాల్గవ మైసూరు యుద్ధాన్ని, రెండవ మరాఠా యుద్ధాన్ని చేశాడు. అలాగే హైదరాబాద్, అవధ్‌లతో సహకార సంధిని కుదుర్చుకున్నాడు. లార్డ్ మింటో 1809లో రంజిత్ సింగ్ మహారాజుతో అమృతసర ఒప్పందాన్ని కుదుర్చుకున్నాడు.

ఈ కాలంనాటి [illegible] రెండు ముఖ్య అంశాలను పేర్కొన్నారు (1) రెండు ఒప్పందాలు (మైసూర్ తప్ప) సమానత్వం, రెసిప్రొసిటీ పరస్పర ప్రాతిపదికన కుదుర్చుకోబడినాయి. (2) తన ప్రజలపై పాలనను గల అంతర్గత అధికారాన్ని ఈ ఒప్పందాల ద్వారా

గుర్తుంచండి. బ్రిటిష్ వారి సంస్థానముల పట్ల వ్యవహారములలో జోక్యం చేసుకొనుటను వ్యక్తీకరించండి.

Q: Policy of Subordinate Union (1857. 1935).

జ: పేజీ. 316 Sprectrum Modern India.

Q: Towards the princes canning adopted a policy of "punishing resistance and rewarding obedience". 200 words.

జ: పేజీ. 165 of Brilliant History Set 7 Main.

Q: The tribal and peasant rebellion laid the foundation of the revolt of 1857. comment in 200 words.

జ: పేజీ. 169 of Brilliant History Set 7 Main

Q: The religious reform movements of the 19th century were "endeavours to recast the old religion (Hinduism) into a new form suited to meet the needs of the new society". 200 words.

అంశాలపై 2 టీంలలో వామపక్ష భావాలు గలవారు
దాదాపు (1/3) భాగము వరకు ఉన్నట్లు తెలుస్తోంది వారు.

కాంగ్రెస్ లో వెలుపల వామపక్ష భావాల పెరుగుదల

(1) M.N. రాయ్ నేతృత్వంలో మరికొంతమంది భారతీయులు
కలిసి 1920 లో తాష్కెంట్ లో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియాను
ఏర్పాటు చేశారు. దీనితో సంబంధం లేకుండానే 1920
తర్వాత పెక్కు వామపక్ష, కమ్యూనిస్టు గ్రూపులు, సంస్థలు
ఏర్పాటు చేయబడ్డాయి. ఇట్టి సంస్థలలో మెజారిటీ
సంస్థలు కలిసి (2) 1925 డిసెంబర్ లో కాన్పూర్ లో PC జోషి
నేతృత్వంలో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (CPI) అనే అఖిల భారత
స్థాయి వ్యవస్థను ఏర్పాటు చేశారు. ~~అప్పటి~~ నుంచి వీళ్లు
కమ్యూనిస్టుల (3) కార్యకలాపాలు ముఖ్యంగా కర్షకులను,
కార్మికులను పార్టీలోకి నిర్వహించు, వారి ద్వారా పని
చేయడం పైన కేంద్రీకృతం అయ్యాయి.

ఆచార్య నరేంద్ర దేవ్, జయప్రకాశ్ నారాయణ్ ల
నేతృత్వంలో (4) 1934లో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ ఏర్పాటు
చేయబడింది. 1939లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి
రాజీనామా చేసిన తర్వాత సుభాష్ చంద్రబోస్ (5) "ఫార్వర్డ్
బ్లాక్" పార్టీని స్థాపించారు. 1930 ~~దశకం~~ దశకంలో
(6) 'ఆలిండియా స్టూడెంట్స్ ఫెడరేషన్' (AISF), (7) ఆలిండియా ప్రోగ్రెసివ్
రైటర్స్ అసోసియేషన్ వంటి సంస్థలు ఏర్పాటయ్యాయి.
వామపక్ష పార్టీల గ్రూపుల ఆవిర్భావం (8) నూతన తరం
రాజకీయ కార్యకర్తలను అందించింది. వీరు కర్షకులను,

కార్మికులను వ్యవస్థీకరించే ~~ప్రయత్నాలు~~ (ఎంతో ఉత్సాహంతో) కృషి చేశారు. ~~ఈ ప్రయత్నాల ఫలితం~~ ఆ తర్వాతి కాలంగా నగరాల్లో ట్రేడ్ యూనియన్లు (10) బలంగా ఎదిగాయి. దీంతో అంతటా ముఖ్యంగా యు.పి., బీహార్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ, పంజాబ్‌లలో కిసాన్ సభలు వెలిశాయి. అఖిల భారత స్థాయిలో (11) మొదటి కర్షక సంస్థ అయిన ఆలిండియా కిసాన్ సభ 1936లో స్థాపించబడింది.

→ 5 stages in CPI

1) 3 కుట్రల దశ పెషావర్, కాన్పూర్, మీరట్ (1922-23, 1924, 1929-33)

   1934 CPI పైన ban

2) Δ ఉద్యమ పోటీ — గాంధీజీ కి ప్రత్యామ్నాయం నాయకుడు. అవుతాడు

3) 1930 దశకంలో (ప్ర)జా విప్లవ భావాలు — [illegible] CPI

4) WWII మొదట్లో సా. వా. కి వ్యతిరేకత Hitler రష్యా పై దాడి చేయగానే రష్యా మిత్ర కి మద్దతు! కమ్యూనిస్టు > CPI అప్రతిష్ఠ

5) Cabinet మిషన్ కి భారత్ ని 17 [illegible] ఇవ్వాలని సిఫారసు — 1947 కి CPI కొత్త తన స్వభావాన్ని మార్చుకుంది.

→ CSP 1942 Quit Ind Mvt కు పూర్తి మద్దతు + కీలక పాత్ర !

3వ

11.12.05

The Kisan Movement

1920 వ దశకంలో దేశంలో సోషలిస్టు భావాలు వ్యాపించి దేశంలోని వివిధ ప్రాంతాలలో పెద్ద కర్షకుల పార్టీలు ఏర్పాటయ్యాయి. ఈ దశకంలో పెద్ద ముఖ్యమైన రైతు ఉద్యమాలు చూడటం చేసుకున్నాయి. ఇట్టి ఉద్యమాలకు ముఖ్యమైన కేంద్రాలలో యు.పి. హరదోయి. బహరైచ్, తాలూకాదారీ పద్ధతులలో రైతుల పరిస్థితి దారుణంగా మారింది. జమీందారులు రైతుల నుండి పన్ను ఉక్కు వసూలు చేశారు. కాని ఔధ్ ప్రాంత రైతులను ముఖ్యమైనదిగా వ్యతిరేకంగా వ్యవస్థీకరించినవాడు బాబా రామ్ చంద్ర అనువాడు. సన్యాసి వేషధారణలో ఉండి ఇతడు రైతులలో కలసిమెలసి తిరిగి, రైతులలో సంఘాలను స్థాపించి గ్రామ స్థాయి రైతులను ఉద్యమవంతులను చేశాడు. వ్యవస్థీకరించిన తరువాత ఐక్యంగా పోరాడినప్పుడే ప్రభుత్వంలో, తాలూకాదార్ల బంధనాలు ఛేదించగలరని ఇతడు రైతులకు బోధించాడు.

1920 లో కాంగ్రెస్ ప్రారంభించిన సహాయ నిరాకరణోద్యమంలో ~~[illegible]~~ రైతు ఉద్యమం పాలుపంచుకుంది. 1921 లో రైతు ఉద్యమాలు హింసాత్మకమై రాయబరేలి, ఫైజాబాద్, సుల్తాన్‌పూర్ (మధ్య యు.పి.) కి వ్యాపించాయి. [1921 ఫిబ్రవరి లో యు.పి.లోని ఒక గ్రామమైన చౌరీచౌరా లో 3000 మంది రైతుల ఊరేగింపుపై పోలీసులు కాల్పులు జరుపగా జరిగిన హింసాత్మక సంఘటనలో పోలీస్ స్టేషన్ తగులబెట్టగా 22 మంది పోలీసులు మరణించారు.]

రైతులను భూములనుండి వెళ్లగొట్టరాదని నిలుపుదల చేయాలని రైతులు ప్రదర్శనలు నిర్వహించారు.

1921 జనవరిలో ఫురీసత్‌గంజ్ బజారు వద్ద, బట్టలు, ధాన్యం అధిక ధరలకు, వ్యాపారుల్ని ప్రోత్సాహించినందుకు నిరసన తెలుపుతున్న రైతులపై పోలీసులు జరిపిన కాల్పుల కారణంగా, మార్చినెలలో ముస్సాబజంగ్ (బస్తీ) రాయబరేలి జిల్లా వద్ద జరిగిన కాల్పులలో అనేకమంది రైతులు మరణించారు.

1921 వేసవి నాటికి (1) గాంధీజీ అనుచరుల విధానంవల్ల, (2) కాంగ్రెస్ ఉద్యమ ఉద్యమ లక్ష్యాలను చేసిన ప్రయత్నం వల్ల, (3) అవధ్ రెంట్ చట్టానికి 1921 చేసిన సవరణవల్ల ఉద్యమం చల్లారింది. అయితే 1921 చివరలో, 1922 ప్రారంభంలో హర్దోయి, బారాబంకి, సీతాపూర్ జిల్లాలలో ఉద్యమం మళ్ళీ బలపడింది. ఈ జిల్లాలలో మదరిపాసి (Madari Pasi) ఆధ్వర్యంలో 'ఏకా' (Eka) ఉద్యమం ఉధృతంగా సాగి పాలనాయంత్రాంగానికి, భూస్వాములకు పెద్దసవాలుగా నిలిచింది. అయితే పోలీసుల దమనకాండ వల్ల మళ్ళీ విఫలమైంది.

ఉత్తర బీహార్‌లో స్వామి విద్యానంద నేతృత్వంలో రైతు ఉద్యమం దర్భంగరాజు రైతులపై జరుపుతున్న అణచివేతకు వ్యతిరేకంగా కొనసాగింది. అందులో హింస లేదు.

బెంగాల్‌లో రైతులు యూనియన్ బోర్డు పన్నులు చెల్లించటాన్ని నిరాకరించే ఉద్యమాన్ని నడిపారు. ఇది మిడ్నాపూర్ జిల్లాలో తీవ్రమైంది. దీని ఫలితంగా యూనియన్ బోర్డు సభ్యులు రాజీనామా చేశారు. ప్రభుత్వం మళ్ళీ వాటి పన్నులను రద్దుచేసింది. ఈ ఉద్యమం విజయవంతమయింది.

గుజరాత్‌లో రైతులను మొబిలైజ్ చేయటానికి సమాయత్తం కాంగ్రెస్ కృషిచేసింది. 1927లో ప్రభుత్వ భూమిశిస్తును,

ప్రభుత్వం రైతన్నని వెళ్ళించింది. 1928 లో బార్డోలి సత్యాగ్రహం వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో జరిగింది. ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబించినా ఉద్యమం లొంగక పోవడంతో చివరకు రైతుల డిమాండ్లను అంగీకరించింది.

ఈ ఉద్యమాలే కాక, దేశంలోని ఇతర ప్రాంతాలలో ప్రత్యేకంగా రైతుల ఆందోళనలు జరుగుతూనే వున్నాయి. రాజస్థాన్, మలబార్ (మోప్లా), బెంగాల్, అస్సాం వంటి ఇతర ప్రాంతాల్లోను రైతులు జరిపిన ఉద్యమాలు తీవ్రంగా ప్రభావితం చేశాయి.

1930 దశకంలో రైతు ఉద్యమాలు : వివిధ ప్రాంతాల్లో 1930 దశకంలో కూడా రైతులు ఆందోళనలు ఉద్యమాలు చేశారు. అప్పుడు రైతుల పరిస్థితి తీవ్రరూపం దాల్చింది. ఇందుకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ "నో టాక్స్" ఉద్యమం చేపట్టి జమీందార్లను ప్రభుత్వానికి పన్నులు చెల్లించవద్దని కోరింది. కొంతమంది నాయకులు రైతులకు మద్దతుగా "నో-రెంట్" ఉద్యమం ప్రారంభించాలని కోరారు. 1931 చివరలో 'నో రెంట్' ఉద్యమం ప్రారంభించగా కౌలుదార్ల నుండి గొప్ప స్పందన వచ్చింది. వారు జమీందార్లకు కౌలు చెల్లించడం నిలుపుచేశారు. ఈ ఉద్యమం రాయబరేలి, ఆగ్రా, కాన్పూర్, అలహాబాదులలో వ్యాపించింది. జవహర్‌లాల్ బరేలీలో కాళికాప్రసాద్ అనే నాయకుడు రైతులను అప్పులు చెల్లించవద్దని పిలుపునిచ్చాడు. అయితే ప్రభుత్వం ఉద్యమాన్ని అణచివేసింది.

బెంగాల్, బీహార్లలో కూడా రైతులు 'నో టాక్స్' ఉద్యమంలో పాల్గొన్నారు. బెంగాల్లో రైతునాయకులు

ఉప్పు తయారుచేసి చట్టాన్ని బహిరంగా అతిక్రమించారు. మానకొండూర్, సింగపురం, దివాన్‌దేవరలలో కొందరు తెలుగు రైతులు ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుకి వెళ్ళారు.

మద్రాసు ప్రెసిడెన్సీలో కూడా రైతు ఉద్యమాలు ఊపు అందుకున్నాయి. 1928లోనే ఆంధ్ర రైతుల అసోసియేషన్ ఏర్పడింది. ప్రొఫెసర్ ఎన్.జి. రంగా దీని నాయకులు. రైతుల అత్యవసర డిమాండ్లపై ఈ అసోసియేషన్ ప్రచారం ప్రారంభించింది. కౌలు తగ్గింపు ఈ డిమాండ్లలో ముఖ్యమైనది. సివిల్ డిస్‌ఒబిడియన్స్ ఉద్యమం మొదలైనప్పుడు తంజావూరులో రైతుల సమావేశాలు నిర్వహించి, భూమి శిస్తు కట్టవద్దంటూ ప్రచారం చేశారు. తంజావూరు, మధుర, సేలంలలో ఆందోళన ఉధృతమైంది. 1931 నాటికి (కౌలు చెల్లింపులు) ధాన్యం [illegible] చేయడం ప్రారంభం అయింది. గవర్నమెంట్, కాంగ్రెస్ రైతు ఉద్యమాన్ని నియంత్రించడానికి ప్రయత్నం చేసినా, అది ఇంకా ఉధృతం పెరుగుతుంది.

ఆల్ ఇండియా కిసాన్ సభ ఏర్పాటు

వివిధ ప్రావిన్సులలో, ప్రాంతాలలో 1920 దశకంలోనే కిసాన్ సభలు ఏర్పడినా, సోషలిస్టులు, కమ్యూనిస్టులు రైతులకు ఒక కేంద్ర సంస్థ అవసరం అని భావించారు. వీరి ప్రయత్నాల వల్ల 1936లో ఆల్ ఇండియా కిసాన్ సభ [AIKS] ఏర్పాటు అయింది. 1937 నాటికి వివిధ ప్రావిన్సులలో దీనికి బ్రాంచీలు ఏర్పడ్డాయి. ఆచార్య ఎన్.జి. రంగా, స్వామి సహజానంద్, నరేంద్ర దేవ్, ఇందులాల్ యాజ్ఞిక్

మొదలైన వారు (అఖిల భారత కిసాన్ సభ యొక్క 43

ప్రధాన నినాదాలు. కిసాన్ సభ డిమాండ్లు:

1) ఆర్థిక పీడన నుండి రైతులకు రక్షణ.
2) జమీందారీ, తాలూకాదారీ వంటి భూస్వామ్య వ్యవస్థ రద్దు
3) భూమి శిస్తు, కౌలు తగ్గింపు
4) రుణాలపై మారటోరియం
5) వడ్డీ వ్యాపారులకు లైసెన్సులు ఇవ్వడం
6) వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు
7) వ్యవసాయ పంటలకు సరియైన ధరలు
8) నీటి పారుదల సౌకర్యాలు మొదలైనవి.

రైతుల సమావేశాల్లో, ప్రదర్శనల్లో ఈ డిమాండ్లకు ప్రాముఖ్యం కల్పించి, వాటిని నెరవేర్చమని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చారు. AIKS కాంగ్రెస్ తో సంబంధం లేకుండా స్వతంత్రంగా పనిచేయాలని నిర్ణయించింది. రైతు విమోచనలు వారి స్వంత సంస్థ ద్వారానే జరుగుతాయని ప్రకటించింది.

కిసాన్ సభ భూస్వాములకు వ్యతిరేకంగా తీవ్రతరమైన ఉద్యమాన్ని ప్రారంభించింది. బీహార్ లో 1937-38 లో బకాస్త్ ఉద్యమం ప్రారంభమైంది. బకాస్త్ అనగా స్వాధీనం చేసిన. బాగా రగులుకొన్న ఈ ఉద్యమం భూస్వాములు సాగుచేస్తున్న రైతులను భూముల నుండి వెళ్ళగొట్టకుండా ఉండేందుకు ఉద్దేశించింది. రైతులకు, భూస్వాములకు మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి.

బెంగాల్ లో కూడా కిసాన్ సభ క్రియాశీలకంగా ఉంది.

బుర్ద్వాన్ జిల్లాలో దామోదర్ కెనాల్ నిర్మాణం తర్వాత రైతులపై కెనాల్ టాక్స్ విధించగా, ఈ టాక్స్ తగ్గించాలని కిసాన్ సభ సత్యాగ్రహ ఉద్యమాన్ని నిర్వహించింది. ప్రభుత్వం విధిలేక ఈ కోర్కెను ఆమోదించింది. ఉత్తర బెంగాల్ జిల్లాలో 'హాట్ టోలా' (hat tola) ఉద్యమం ప్రారంభించబడింది. రైతులు వారాంతపు మార్కెట్లలో (సంతలు) (hats) ధాన్యం, బట్టలు, కూరగాయలు, పశువులు అమ్మినప్పుడు భూస్వాములు కొంత పన్ను వసూలు చేసేవారు. రైతులు దీనిని చెల్లించడానికి నిరాకరించారు. కొన్ని సందర్భాలలో భూస్వాములు పెద్ద రైతులకు వెనుకాడుతూ తప్పించారు.

1939లో పాలుకి సాగుచేసే రైతుల (share croppers) ఉద్యమం జోరుచేసుకుంది. ఈ పెద్ద రైతులను సాగుభూమి నుండి భూస్వాములు వెళ్లగొట్టారు. ఈ ఉద్యమంలో రైతులు పంట మొత్తాన్ని తమ స్థలాలలో దాచటం ప్రారంభించారు. అంతకుముందు ఈ మొత్తాన్ని భూస్వాముల ధాన్యాగారాల వద్ద నిల్వచేసేవారు. ఉత్తర బెంగాల్ లోని దినాజ్పూర్లో ఈ ఉద్యమం ఉద్ధృతం అయింది. ఈ ప్రభుత్వం రైతులతో ఒక రాజీకి వచ్చింది. భూవివాదాలలో భూస్వాములకు, రైతులకు సమానమైన ఒక చొప్పు ధాన్యం నిల్వచేసేట్టు అంగీకారం కుదిరింది. అయితే ఈ ఉద్యమం విజయవంతమైంది. ఇట్లే బెంగాల్లో, ఆంధ్రప్రదేశ్లో కూడా రైతు పోరాటాలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్లో రైతులను వ్యవస్థీకరించటంలో ఆచార్య N.G. రంగా కీలక పాత్ర వహించారు.

Q: What was the congress response to కాంగ్రెస్ - రైతులు peasant movement? 245

బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో రైతుల బలాన్ని (ప్రజల్ని) కాంగ్రెస్ కు అనుకూలంగా మలచుకుంది. రైతుల సమస్యలు, వారి బాధలపై కాంగ్రెస్ శ్రద్ధ చూపింది. 1937లో నెహ్రూ "రైతు సమస్య ఇండియా యొక్క అత్యంత ముఖ్యమైన సమస్య. భూమిలేని కూలి లేరు" అని ప్రకటించడంలో నీతి వెల్లడి అవుతుంది.

భారత రైతులలో వెల్లువెత్తిన వర్గ చైతన్యానికి, ఉద్యమాలకు ప్రతినిధులుగా కిసాన్ సభ తీవ్రస్థాయి డిమాండ్లను కాంగ్రెస్ లోని "right wing" ఆందోళన చెందింది. బలహీన పరచడం వారు సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమానికి రైతుల మద్దతు కోరారు గాని, భూస్వాములకు వ్యతిరేకంగా రైతుల డిమాండ్లను తిరస్కరించారు. రైతు భూస్వాములకు వ్యతిరేకంగా రైతులు ఉద్యమించే సమయంలో, వారు తాత్కాలిక విరామానికి ప్రయత్నించేవారు. రైట్ వింగ్ వారు కిసాన్ సభను కాంగ్రెస్ సంస్థకు పోటీ సంస్థగా భావించారు. రైతును, జమీందారును మధ్య గొడవలు సృష్టిస్తే అది కాంగ్రెస్ ను బలహీన పరచి జాతీయ ఐక్యతను దెబ్బతీస్తుంది.

కిసాన్ సభ, రైతు ఉద్యమాల వైపు నుంచి పరిశీలించినప్పుడు రైతాంగానికి ప్రాధాన్యత కాంగ్రెస్ ను వ్యతిరేకంగా ప్రచారం చేశారు. వారికి దీర్ఘ ఉద్యమానికి కోసం కాంగ్రెస్ చేసే కృషి పట్ల, కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసం ఉంది. కానీ కాంగ్రెస్ లోని right wing

నాయకులవలె కాక, దీనికి బ్రిటిష్ వారినుండి విముక్తియైనాక, బ్రాహ్మణుల (జమీందార్ల), పెత్తందార్ల జులుం నుంచి కూడ విముక్తి కావాలని కోరుకున్నారు. ప్రాథమికంగా కమ్యూనిస్టులని కాంగ్రెస్ నాయకత్వానికి, రైతు నాయకత్వానికి మధ్య తీవ్ర విభేదాలు వచ్చాయి.

13.12.05

Growth of Trade Union

Introduction: వలసవాద ప్రభుత్వం, బ్రిటిష్ పాలన, పాశ్చాత్య ఆదర్శాలు/విద్య ఆదర్శాల ప్రేరణ. ప్రాముఖ్యతల ఆధికంగా రైతుల, కార్మికుల ఉద్యమాలు 19 శతాబ్దం రెండవ అర్ధభాగంలో చోటుచేసుకున్నాయి. 20 వ శతాబ్దం మొదటి అర్ధభాగంలో ఈ ఉద్యమాలు వ్యవస్థాగతమైన రూపు దిద్దుకుని, వలసవాద ప్రభుత్వం లేక విధానాన్ని మార్పులకొరకు ఒత్తిడి తీసుకువచ్చాయి. కార్మికవర్గం, రైతు ఉద్యమాల వెలుగులో మార్పులకు దారితీసిన ముఖ్య అంశాలు:

1) ప్రజా రాజకీయాలు, జన సమీకరణ పైన పెరిగి ... చూపడం వలన నూతన పోకడలు జాతీయోద్యమంలో చోటు చేసుకోవడం
2) భారత ప్రజలలో అన్ని వర్గాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిన మొదటి ప్రపంచ యుద్ధం యొక్క ఆర్థిక, సాంఘిక పరిణామాలు
3) బోల్షివిక్ రష్యా ప్రభావం, ఇండియాలో సోషలిస్టు భావాల ఎదుగుదల మొదలైనవి.

కార్మికుల పరిస్థితులు: ఇండియాలో ట్రేడ్ యూనియనిజం ఎదుగుదలకు కార్మికుల పరిస్థితులే చాలావరకు కారణమని చెప్పవచ్చు. కర్మాగారాల జీవించే పరిస్థితులు, పనిచేసే చోటు పరిస్థితులు చాల దయనీయంగా ఉండేవి. వారు రోజుకి 15 నుంచి 18 గంటలు పనిచేసేవారు. సెలవులకు అవకాశం లేదు. ఉద్యోగ భద్రత లేదు. వారు చౌకబారుగా ఉండే బస్తీ

← This is Only Introduction →

బస్తీలలో లేదా మురికివాడలలో నివసించేవారు. వారికి నీటి సరఫరా కాని, పారిశుద్ధ్య వసతులు గాని ఉండేవి కావు. వారు జాబర్స్ (సిరదార్స్) దయాదాక్షిణ్యాలపై ఆధారపడటం వల్ల, ఆ జాబర్స్‌కు లంచాలు ఇవ్వవలసి వచ్చేది.

మిల్లలో కార్మికుల పరిస్థితి ఎంతో దారుణంగా ఉండేది. మిల్లులలో వారు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గం॥ వరకు పనిచేయాల్సి వచ్చేది. స్త్రీలు, పిల్లలు కూడా గనుల్లో పనిచేసేవారు. ప్రమాదాలు సర్వ సాధారణం. 1923 వరకు ప్రమాద బీమా లేకున్నది. ఆ పరిస్థితిలో కార్మికులు నష్టపరిహారం కోసం క్లెయిమ్ చేసుకోవటం కష్టం. యజమానులు అధిక లాభాలు పొందేందుకు వీలుగా కార్మికుల వేతనాలు సాధ్యమైనంత తక్కువగా ఇచ్చేవారు. ఉత్పత్తి తక్కువగా చేయడం, ఆలస్యంగా వచ్చుటకు, సామానులు పాడుచేయడం కార్మికునికి జరిమానా విధించేవారు. కార్మికులు అనారోగ్యంతో తరుచు కాబూలీవాలాల వద్దకు వెళ్ళేవారు. వారు కార్మికుల వద్ద అధిక వడ్డీ గుంజేవారు. ప్రావిడెంట్ ఫండు గాని, పెన్షనుకి గాని అవకాశం లేదు.

Rise of trade unionism.

Intro ① కార్మిక వర్గ ఉద్యమంలో ట్రేడ్ యూనియనిజం ఆవిర్భావం ఒక నూతన శకానికి నాంది పలికింది. ఫ్యాక్టరీలలో, మిల్లులలో లేదా పనిచేసే పరిస్థితుల మెరుగుదల కొరకు కార్మికులు ఏర్పాటు చేసుకొనే అసోసియేషన్లే ట్రేడ్ యూనియన్లు. 19వ శతాబ్దంలో మిల్లులు, ఫ్యాక్టరీల స్థాపనవల్ల, వందలాది మంది

కార్మికులు తెలిసి పనిచేయడం, ప్రతి రోజు కలవడం 49
సంభవించింది. ఇది వారి సమస్యలు చర్చించుకోవడానికి
ఐకమత్యం మరియు ఉండడానికి అవకాశం కల్పించింది.
కార్మికులలో మొదటి నుండి ఎక్కువ కాలం నుండి విభేదాలున్నాయి.
యజమానుల్లో వారికి సమస్యలను తీర్చేవి ట్రేడ్ యూనియన్లను
ఏర్పాటుచేసే భావన లేదు. అయితే కొంతమంది
ముఖ్యమైన బయటివ్యక్తులు (outsiders) ఎక్కువగా ముందు
ఉద్యోగుల, కార్మికుల తరపున చెప్పి వారిని ట్రేడ్ యూనియన్లుగా
వ్యవస్థీకరించారు. చాలా సందర్భాల్లో వారే ట్రేడ్
యూనియన్లకు నాయకులుగా ఉండేవారు.

② Early History

కార్మికుల ఆధునికమైన పరిస్థితులకు చలించిపోయిన
కొన్నిమంది వ్యక్తులు, వారు పనిచేస్తున్న పరిస్థితులను
మెరుగు పరిచేందుకు ప్రయత్నించారు. ఉదాహరణకు
బెంగాల్లో రాడికల్ భావాలు కల శశిపద బెనర్జీ కార్మికుల
సభ (working men's club) ను ఏర్పాటుచేశారు. 1874లో
అతడు 'భారత శ్రమజీవి' అనే పత్రికను ప్రారంభించాడు.
జూట్ కార్మికులలో విద్యావ్యాప్తికి రాత్రి పాఠశాలలను
నిర్వహించాడు. కాని అతడు ట్రేడ్ యూనియన్ను
ఏర్పాటు చేయలేదు. బొంబాయిలో ఎన్.ఎమ్. లోఖాండే,
'దీనబంధు' అనే వారపత్రికను ప్రారంభించాడు. అతను
1890లో 'బొంబాయి మిల్-హాండ్స్ అసోసియేషన్' ను
స్థాపించాడు. ఈ అసోసియేషన్ ట్రేడ్ యూనియన్ కాకపోయినా,
క్రింది డిమాండ్లను చేసింది.

1. పని గంటల తగ్గింపు

2) వారానికొక సెలవు దినం
3) ప్రమాదాలలో కార్మికులు గాయపడినప్పుడు వారికి నష్టపరిహారం చెల్లించటం.

అనీబిసెంట్ యొక్క సన్నిహిత సహచరుడైన <u>బి.పి.వాడియా</u> 1918లో 'మద్రాస్ లేబర్ యూనియన్' ఏర్పాటు చేశారు. ఇదే ఇండియాలో ఏర్పడిన తొలి మొదటి ట్రేడ్ యూనియన్. బట్టల మిల్లుల కేంద్రమైన అహమ్మదాబాద్‌లో 1918లో <u>గాంధీజీ</u> కార్మికుల సమ్మెను నడిపారు. 21 రోజులు సమ్మె నడువగా, గాంధీజీ నిరాహార దీక్ష చేపట్టారు. 3 రోజులకు ఆ సంక్షోభం ముగిసింది. 1920లో గాంధీజీ "మజూర్ మహాజన్"ను ఏర్పాటు చేశారు. ఇది కార్మికులకు, యాజమాన్యానికి మధ్య సామరస్య సంబంధాలను బోధించింది.

③ <u>అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏర్పాటు</u>:

పైన పేర్కొన్న కృషి వల్ల ట్రేడ్ యూనియన్ ఉద్యమం మెల్లగా వేళ్లూన సాగింది. 1919-20 లో కాన్పూర్, కలకత్తా, బొంబాయి, మద్రాస్, జంషెడ్‌పూర్, అహమ్మదాబాద్ వంటి పెద్ద పారిశ్రామిక కేంద్రాలలో సమ్మెల పరంపర కొనసాగింది. ఈ నేపథ్యంలో <u>1920లో బొంబాయిలో అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్</u> ఏర్పాటు చేయబడింది. మోతీలాల్ నెహ్రూ, అనిబిసెంట్, సి.ఎఫ్. ఆండ్రూస్, BP వాడియా, ఎన్.ఎమ్. జోషి వంటి ప్రముఖ జాతీయవాద నాయకులు, ట్రేడ్ యూనియనిస్టులు పాల్గొన్న AITUC మొదటి సమావేశానికి <u>లాలా లజపతిరాయ్</u> <u>అధ్యక్షత</u> వహించారు. భారత కార్మికుల AITUC కేంద్ర సంస్థ.

1920 దశకంలో సమ్మెలు తరచూ జరిగినా

కార్మికులలో ట్రేడ్ యూనియనిజం పెరుగుదల మెల్లగానే 51
కొనసాగింది. రాయల్ కమిషన్ అనే పేరుగల దీనికి
రెండు కారణాలను పేర్కొంది.

i) ~~భాషా భేదాలు~~ భాషా భేదాలు, తెగల భేదాలు
కార్మికుల ఐకమత్యానికి అడ్డుగా నిలిచాయి. ఉదాహరణకు
బెంగాల్ జూట్ మిల్స్‌లో ఎక్కువమంది కార్మికులు బీహార్,
యు.పి లకు చెందినవారే. బెంగాలీ కార్మికులు
మైనారిటీగా ఉండేవారు.

(ii) జాబర్స్ (jobbers), ~~మిల్లు~~ మిల్లు / ఫ్యాక్టరీ యాజమాన్యాలు
ట్రేడ్ యూనియన్ల పెరుగుదలకు వ్యతిరేకంగా ~~ఉండేవారు~~ పనిచేయడం.

1929లో దాదాపు 1.9 లక్షల మంది కార్మికులు
సభ్యత్వం కలిగిన 51 ట్రేడ్ యూనియన్లు మాత్రమే AITUC కి
అనుబంధంగా ఉన్నాయి. ఉద్యోగం నుండి తొలగించబడతామేమో
-నన్న భయంవల్ల కూడా కార్మికులు ట్రేడ్ యూనియన్లకు
దూరంగా ఉన్నారు.

(4) <u>ట్రేడ్ యూనియన్ల ఎదుగుదల</u>: ఇటువంటి అడ్డంకులున్నప్పటికీ
ట్రేడ్ యూనియన్ ఉద్యమం కార్మికులలో ప్రాబల్యం
పొందింది. దీనికి ముఖ్యకారణం కార్మికులు సమిష్టిగ
గనులు, సరైన నివాసాలు లేకపోవడం, తక్కువ వేతనాలు,
ఉద్యోగం నుండి తొలగింపు వంటి పెద్ద బాధలను
ఎదుర్కోవడమే. వారు 'బయటి వ్యక్తుల (outsiders) వైపు'
సహాయం కోసం చూశారు. జాతీయ నాయకులు,
సోషలిస్టులు, కమ్యూనిస్టులు ఈ బయటి వ్యక్తులు. కొన్ని
సందర్భాలలో వారు ఏ పార్టీకి చెందినవారు కారు. ఈ
outsiders కార్మికులలో సమావేశాలు నిర్వహించేవారు,

కమ్యూనిస్టుల పనుల ప్రభావాలు ప్రసిద్ధి చెందిన
ప్రభుత్వం అణచివేసింది. కాని కార్మికులు ట్రేడ్
యూనియన్లను వ్యవస్థీకరించారు. వీటిలో అధిక
శాతం AITUC కు అనుబంధంగా ఉండేవి. యూనియన్ల
ద్వారా కార్మికులు ఉద్యమించినప్పుడు కార్మికులు సమ్మెలు
చేశారు. ట్రేడ్ యూనియన్లు సమ్మెలో ఉన్న కార్మికుల
తరఫున ఆర్థికంగా సహాయం అందించేవి. ఎందుకంటే
సమ్మెలో కార్మికుల జీతాలు రావు గనుక. సమ్మెల వల్ల
కార్మికులు అనేక ఇబ్బందులకు గురైనా, అసంఖ్యాకంగా
సమ్మెలు జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు,
వాణిజ్య సంస్థలలో పని చేసే మధ్య తరగతి
ఉద్యోగులు కూడా ట్రేడ్ యూనియన్లు ఏర్పడి సమ్మెలు చేశారు.
ఈ కాలంలో జరిగిన చెప్పుకోదగిన సమ్మెలలో
ముఖ్యమైనవి:

i) 1924లో బొంబాయిలోని నూలుమిల్లులలో బోనస్
చెల్లింపులను నిలిపివేసిన కారణంగా దాదాపు 1,50,000
మంది కార్మికులు పెద్ద సమ్మె నిర్వహించారు

1926లో N.M. జోషి ఆధ్వర్యంలో ట్రేడ్ యూనియన్ చట్టం
ఏర్పడింది.

(ii) 1928లో బొంబాయిలో సాధారణ సమ్మె జరిగింది. దీనిలో
ప్రభుత్వం జోక్యం చేసుకుంది.

X(iii) బెంగాలులోని హౌరా జిల్లాలో బౌరియా ప్రదేశాల
ఫోర్ట్ గ్లోస్టర్ మిల్లులో దాదాపు 6 నెలలపాటు సమ్మె జరిగింది

(iv) 1929లో జూట్ మిల్లులో సాధారణ సమ్మె జరిగింది.
ప్రభుత్వ జోక్యంతో అది అంతం అయింది.

53

(4) బొంబాయి గిర్నిలోని టెక్స్‌టైల్ మిల్లు కర్మాగారాల్లో పనిచేసే 20వేల మంది కార్మికులు 1920లో లేబర్ ఆర్గనైజేషన్‌గా ఏర్పడ్డారు. కర్మాగారాలలోని చాలామంది కార్మికులను ఉద్యోగం నుంచి తొలగించిన కారణంగా 1928లో 6 కార్మికులు దాదాపు 6 నెలలపాటు సమ్మె చేశారు. సమ్మె పూర్తిగా విజయవంతం కాకపోయినా, లేబర్ ఆర్గనైజేషన్‌ను బలోపేతం చేసింది.

ఇదే సమయంలో మిల్లుల యాజమాన్యం వేతనాలలో 20% తగ్గింపు ప్రకటించడంతో 85% మిల్లులలో కార్మికులు సమ్మె చేశారు. ట్రేడ్ యూనియన్ ఉద్యమానికి మద్రాసు నగరం కూడా ఒక ముఖ్యమైన కేంద్రంగా ఉంది. మొదటి మేడే వేడుకలు 1923లో మద్రాసులో సింగారవేలు ఆధ్వర్యంలో జరిగాయి.

(5) AITUC లో చీలిక : 1929లో ఏర్పడిన ప్రపంచ ఆర్థిక మాంద్యం ఇండియాలో 1936 వరకు కొనసాగింది. దీని కారణంగా వందలాది ఫ్యాక్టరీలు మూతపడి వేలాది మంది కార్మికులు తమ ఉద్యోగాలను కోల్పోయారు. ట్రేడ్ యూనియన్ల సంఖ్య కూడా తగ్గిపోయింది. ఈ దశలో ఉద్యమ వ్యూహాలపై AITUC లో రెండు చీలికలు సంభవించాయి. మొదటి చీలిక 1929లో జరిగింది. అప్పుడు AITUC కు జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షుడు. బ్రిటిష్ ప్రభుత్వం నియమించబడిన రాయల్ కమీషన్ ఆన్ లేబర్‌ను AITUC బాయ్‌కాట్ చేయాలా వద్దా అనే అంశంపై మితవాదులకు అతివాదులకు మధ్య తీవ్ర భేదం వచ్చింది. మితవాదులు దానిలో చేరాలని భావించగా, అతివాదులు బాయ్‌కాట్ చేయాలన్నారు. చివరకు మితవాదులు AITUC నుంచి విడిపోయి, V.V. గిరి అధ్యక్షతన "ఇండియన్ ట్రేడ్

యూనియన్ ఫెడరేషన్ ను ఏర్పాటుచేశారు. 1931లో ఇంకొక చీలిక వచ్చింది. కమ్యూనిస్టులు AITUC ని వదిలి రెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ను ఏర్పాటుచేశారు. ఈ చీలికలు ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని బలహీన పర్చాయి.

⑥ నూతన దశ:

అయితే 1935 నుండి ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో ఒక నూతన దశ ~~ప్రా~~ ఆరంభమైనది. AITUC లో సఖ్యత తిరిగి సాధించబడింది. 1936 నుండి భారత ఆర్థిక వ్యవస్థ మెరుగుపడటం ప్రారంభించింది. 1937లో ప్రావిన్స్ లలో కాంగ్రెస్ మంత్రివర్గాలు ఏర్పాటుచేసింది. ~~ఈ~~ మంత్రివర్గాల ఏర్పాటు కార్మికులలో స్ఫూర్తిని రగిలించి, ఆశలను కల్పించింది. 1936, 1939 మధ్య ట్రేడ్ యూనియన్ల సంఖ్య రెట్టింపయింది. వీటిలో సభ్యుల సంఖ్య కూడా ~~[illegible]~~ గణనీయంగా పెరిగింది. 1936లో 157 సమ్మెలు జరుగగా 1939లో 406 సమ్మెలు జరిగాయి.

~~[illegible]~~ ముఖ్యమైన సమ్మెలు: ~~[illegible]~~ కలకత్తాలోని కేశోరాం కాటన్ మిల్స్ లో, అహమ్మదాబాద్ జౌళి మిల్లులలో 1935లో జరిగిన సమ్మె; బెంగాల్ నాగపూర్ రైల్వేలో 1936లో జరిగిన సమ్మె; 1937లో కలకత్తా జూట్ మిల్లులలోను, కాన్పూర్ జౌళి మిల్లులలోను పెద్ద ఎత్తున జరిగిన సాధారణ సమ్మెలు మొదలైనవి.

~~ఈ~~ ఈ కాలంలో జరిగిన ఒక ముఖ్యమైన పరిణామం ఏమిటంటే వామపక్షీయులు, సోషలిస్టులు ట్రేడ్ యూనియన్లు, రైతు సంఘాలను ~~[illegible]~~ కలిపి ఒక సంఘటిత ఉద్యమంగా అది వికాసం చెందడం. ట్రేడ్ యూనియన్ ఉద్యమం విస్తృతి దశ అని చెప్పవచ్చు.

— o —

Q. How did you account for the rise & growth of the Business enterprise in India during the 1st half of the 20th century? (1994)

Q. Trace the industrial growth of British India after the WW I. How did the govt.'s tariff policy influence the growth? (1983)

15.12.05

Industrial Growth upto 1914

భారత దేశంలో బ్రిటిష్ పాలనలో పారిశ్రామిక పరిణామ ప్రక్రియను స్థూలంగా 19వ శతాబ్దంలో పారిశ్రామికాభివృద్ధి, 20వ శతాబ్దంలో పారిశ్రామిక ప్రగతి అని రెండుగా విభజించవచ్చు. ముఖ్యంగా ప్రైవేటు యాజమాన్యంలోనే (దేశీయ లేదా విదేశీయ) ఈ పారిశ్రామిక ఉద్యోగాభివృద్ధి జరిగింది. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత మాత్రమే భారతీయ పరిశ్రమలకు కొంత రక్షణ కల్పించబడింది. అది మినహా భారతీయ పరిశ్రమలు బ్రిటిష్ ఆధిపత్యాన్ని, ప్రపంచ పోటీని లేకుండా స్వతంత్రంగా తట్టుకుని నిలబడవలసి వచ్చింది. పారిశ్రామికాభివృద్ధి నిదానంగా ఉండటానికి ఇదే ముఖ్య కారణము.

దేశీయ పరిశ్రమలు క్షీణించడం, ఆధునిక భారీ పరిశ్రమలు ఏర్పడటం 19వ శతాబ్దంలో చెప్పుకోదగ్గ పారిశ్రామిక ధోరణులు. ప్రైవేటు యాజమాన్యాలు ఈ మార్పును తీసుకొచ్చాయి. భారీ పరిశ్రమల వ్యాప్తి ప్రారంభంలో నిదానంగా ఉండికాని 19వ శతాబ్దం చివరలో ప్రగతి వేగం అందుకొంది.

భారతదేశంలో యంత్రాల ద్వారా భారీ పరిశ్రమల స్థాపన 19వ శతాబ్ది రెండవ భాగంలో ఒక ముఖ్యమైన పరిణామం. 1850-55 మధ్య కాలంలో నూలు, బట్టలు, జనపనార మిల్లులు, గనుల నుండి బొగ్గు త్రవ్వకాలతో పరిశ్రమ ప్రారంభం కావటంతో భారతదేశంలో యంత్రయుగం ప్రవేశించింది. కొవ్జీ నానాభాయ్ 1853లో బొంబాయిలో మొట్టమొదటి బట్టల మిల్లు నెలకొల్పాడు. అట్లాగే మొట్టమొదటి

జనపనార మిల్లుల 1855లో బెంగాల్‌లోని రిష్రాలో ప్రారంభమైంది. 1853 లో భారతదేశంలో మొట్టమొదటి రైల్వే లైను థానే - బొంబాయి మధ్య ప్రారంభించబడింది. 1879 లో మనదేశంలో 56 బట్టల మిల్లులు పనిచేశాయి. 43,000 మంది కార్మికులకు ఉపాధి దొరికింది. 1882లో 20 జనపనార మిల్లులు పనిచేశాయి. వాటిలో ఎక్కువ భాగం బెంగాలులో ఉన్నాయి. ఆ మిల్లులలో సుమారు 20 వేల మంది దాకా పనిచేశారు. 25 సంవత్సరాల కాలంలో భారతదేశం ఏడాదికి ఒక మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది; ఇండియన్ రైల్వేలు 8000 మైళ్ల పొడవుగల రైలుమార్గాలను కలిగి ఉన్నాయి. 19వ శతాబ్దం చివరినాటికి దేశంలో 194 ప్రత్తి మిల్లులు, 36 జనపనార మిల్లుల ఏర్పాటు, బొగ్గు ఉత్పత్తి సాలుకు 6 మిలియన్ టన్నులకు పెరిగింది.

19వ శతాబ్దం రెండవ అర్ధభాగంలోను, 20వ శతాబ్దం ప్రారంభంలోను అభివృద్ధిచెందిన ఇతర యాంత్రపరిశ్రమలలో ముఖ్యమైనవి ఏమనగా ప్రత్తి నుంచి గింజల్ని వేరుచేసే యంత్రాలు, బియ్యం మిల్లులు, పిండి మరలు, కలప మిల్లులు, తోళ్లని శుద్ధిచేసే కర్మాగారాలు, ఉన్ని మిల్లులు, కాగితం, పంచదార మిల్లులు, ఇనుము ఉక్కు కార్ఖానాలు; ఉప్పు, అభ్రకం, సురేకారం మొదలైన ఖనిజ పరిశ్రమలు.

భారీ పరిశ్రమలు లేదా యంత్ర సామగ్రి తయారీ పనిముట్లు కాపిటల్ గూడ్స్ ఉత్పత్తి చేసే పరిశ్రమలు ప్రారం

59

ప్రశ్నం కావటం భారతీయ పారిశ్రామికాభివృద్ధి క్రమంలో తీవ్ర బలహీనత. కాపిటల్ గుడ్స్ ఉత్పత్తి చేసే అటువంటి పరిశ్రమలు లేకపోతే స్వతంత్ర, స్వేచ్ఛా పారిశ్రామిక ప్రగతి సాధ్యం కాదు. యంత్ర నిర్మాణానికవసరమైన ప్లాంటు, ఉక్కు ఉత్పత్తి చేసే భారీ కర్మాగారాలు భారతదేశంలో లేవు. కొద్దిపాటి తేలిక వస్తూత్పత్తుల ఇంజనీరింగ్ పరిశ్రమలు చాలామటుకు ఏర్పడ్డాయి. కొద్దిపాటి గనులు, ఫౌండ్రీలు (లోహాన్ని కరిగించి పోతపోసే కార్ఖానాలు) లోహ నిర్మాణ పరిశ్రమలకు ప్రాతినిధ్యం వహించాయి. భారతదేశంలో 1913లో మొట్టమొదటగా ఉక్కు తయారైంది. ఆ విధంగా భారతదేశంలో ఉక్కు, లోహ నిర్మాణం, యంత్రాల ఉత్పాదనలు. ఖనిజ తైలం వంటి మౌలిక పరిశ్రమలు లేనేలేవు. విద్యుదుత్పాదనలో సైతం భారతదేశం వెనుకబడి ఉంది.

యంత్రోత్పాదక పరిశ్రమలే కాకుండా భారతదేశంలో 19వ శతాబ్దంలో నీలిమందు, తేయాకు, కాఫీ వంటి తోటలు, పరిశ్రమలు వృద్ధి చెందాయి. అయితే ఇవన్నీ సంపూర్ణంగా యూరోపియన్ యాజమాన్యం చేతిలో ఉన్నాయి. బట్టల తయారీలో రంగులద్దడానికి ఉపయోగించే నీలిమందు తయారీ భారతదేశంలో 18వ శతాబ్దాంతంలో ప్రవేశపెట్టబడింది. బెంగాల్, బీహారుల నీలిమందు ఉత్పత్తికి ప్రసిద్ధి చెందాయి. సింథటిక్ (కృత్రిమమైన) రంగు కనిపెట్టబడ్డాక, నీలిమందు పరిశ్రమ క్రమంగా క్షీణించి పోయింది. తేయాకు,

బెంగాల్, దక్షిణ భారతదేశం, హిమాలయ ప్రాంత పర్వత వాలుల్లో 1850 తర్వాత తేయాకు తోటలు బాగా అభివృద్ధి అయ్యాయి. ఈ తోటల యాజమానులు విదేశీయులు కాబట్టి ప్రభుత్వం నామమాత్రపు కిరాయికి భూమి ఇవ్వటం వంటి అనేక సౌకర్యాలు కల్పించింది. ఆనాటికాలంలోనే టీ వాడకం దేశమంతటా వ్యాపించి పోయింది. ఎగుమతి చేసే వస్తువుల్లో ముఖ్యమైన వస్తువుగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఇదే కాలంలో దక్షిణ భారతదేశంలో కాఫీ తోటల పెంపకం వృద్ధి పొందింది. విదేశీయుల యాజమాన్యంలోని ఈ తోటలు పరిశ్రమల వల్ల భారతీయులకు తక్కువ ప్రయోజనం కలిగేది. వాళ్ళ వేతనాలు, లాభాలు విదేశాలకే పోయాయి. వాళ్ళకి అవసరమైన యంత్ర సామగ్రి యావత్తు విదేశాల్లో కొనుగోలు చేశారు. వాళ్ళ సాంకేతిక సిబ్బంది యావన్మంది విదేశాల నుండి దిగుమతి అయిన వాళ్ళు. ఈ తోటల వల్ల మన దేశస్థులకు కలిగిన లాభమల్లా నైపుణ్యం అవసరం లేని పనులు, కూలిపనివాళ్ళ సృష్టి జరిగేది. ఆ కూలీలకు వచ్చేది అతి తక్కువ కూలి. గనులకి గనులు అతి నిష్ఠుర పరిస్థితుల్లో వాళ్ళు పరిశ్రమలంటారు దాదాపు ఇట్లాంటి బానిస పరిస్థితులు ఈ తోటల్లో కొనసాగాయి.

మొత్తంమీద భారతదేశంలో పారిశ్రామిక ప్రగతి అతికష్టంమీద కుంటుతూ సాగింది. ఇదికాక బట్టలు, జనపనార మిల్లులు, బొగ్గు గనులు, రైల్వేల నిర్మాణం, నీలిమందు

టీ, కాఫీ వంటి తోటల పరిశ్రమలకు మాత్రమే ఇది పరిమితమై పోయింది.

భారత పారిశ్రామికాభివృద్ధిలో సమతూకం లేకపోవటం మరొక లక్షణం. విపరీతంగా ప్రాంతీయమైన మొగ్గ కనిపించింది. ఉదాహరణకు బట్టల మిల్లులు బొంబాయి, గుజరాత్ లలో కేంద్రీకరింపబడి వుంటే, జనపనార మిల్లులు బెంగాల్ లో కేంద్రీకృతమయ్యాయి. ఇలా దేశంలోని కొద్ది ప్రాంతాలలోను, పట్టణాలలోను మాత్రమే పరిశ్రమలు కేంద్రీకృతమయ్యాయి. దేశంలో పలు ఇతర ప్రాంతాలు అభివృద్ధి లేకుండా పూర్తిగా వెనుకబడి పోయాయి. ప్రాంతీయ అభివృద్ధిలో ~~ఈ~~ అసమానత ~~ఆదాయంలో~~ తీవ్ర ప్రాంతీయ అసమానతలకు దారి తీయటమే కాకుండా, జాతీయ సమైక్యతా స్ఫూర్తిని దెబ్బతీస్తుంది. ఒక సమైక్య భారత జాతి నిర్మాణ కర్తవ్యాన్ని ఇది కష్టతరం చేసింది.

19వ శతాబ్దంలో పారిశ్రామికాభివృద్ధిలో ప్రైవేటు యాజమాన్యం:

భారతదేశంలో ~~ఆధునిక~~ పరిశ్రమల్లో ఎక్కువభాగం బ్రిటిషు పెట్టుబడికి చెందినవి; లేదా వాళ్ళ పెత్తనం క్రింద వున్నవి. బ్రిటిషు వారికి మాతృదేశంలో పరిశ్రమలు నడపటంలో అనుభవం ఉంది. అనేక లాభాలు ఉన్నందువల్ల ప్రమాదాలు తప్పించటంలో భారతదేశంలో పరిశ్రమల స్థాపనవైపు బ్రిటిష్ పెట్టుబడిదారులు ఆకర్షితులయ్యారు. ఇక్కడ

కార్మికశక్తి కావలసినంత. ముడిపదార్థాలు కావలసినంత చౌకగా అందుబాటులో ఉన్నాయి. తయారైన వస్తువులకు దేశంలో గిరాకీ ఉంది. తేయాకు, జనపనార వస్తువులు, మాంగనీసు ఖనిజాలకు ప్రపంచ - వ్యాపితంగా మార్కెట్ ఉంది. మరొక వైపు వెనుకబడ్డ దేశాల్లో లాభదాయకమైన పెట్టుబడికి అవకాశాలు తగ్గిపోతున్నాయి. ఆ సమయంలో వలస ప్రభుత్వం అధికారులు అన్ని విధాలా సహాయం అందించడానికి, ఆదరించడానికి సుముఖంగా ఉన్నారు. పైగా ఇండియాలో అభివృద్ధి - పరచబడిన వ్యాపారంలో ఎక్కువ భాగం ప్రభుత్వానికి తోడు పరోక్షంగా బ్రిటిష్ ప్రయోజనాలకు సంబంధించినది. ఈ కారణాలవల్ల అనేక పరిశ్రమలలో భారతీయ పెట్టుబడిని విదేశీ పెట్టుబడి (ముఖ్యంగా బ్రిటిష్) సునాయాసంగా మించి పోయింది.

బ్రిటిష్ వారి ఆర్థిక పార్టీలు, బ్యాంకులు, అమెరికన్లు కూడా తొలుత వ్యాపారులుగాను పిమ్మట పారిశ్రామిక పెట్టుబడిగాను ప్రవేశించారు. ఈ కంపెనీలు బాగా సన్నిహితంగా కలిసి ఉండి [illegible] ఉండేవి. మొదట విదేశీ పెట్టుబడులు, వ్యాపారంగా తోటపెంపకంలో ప్రధానమైన పార్టీల పాలై ప్రత్యేకంగా పెద్దగా జరిగినది.

స్వాతంత్ర్య దేశాల్లో ప్రభుత్వాలు పర్యవేక్షించినట్టుగా వ్యాపారాలు, కోటీశ్వరుల నిర్మాణాలు మొదలుపెట్టారు. వ్యాపారాలు పెట్టుబడి పెట్టే సామర్థ్యం, మార్కెట్లోకి చొచ్చే శక్తి, కార్మికులను నిర్వహించే శక్తి

తలెత్తిన వ్యాధులు. చేతివృత్తుల నిపుణులు పెట్టుబడి పెట్టలేకపోయినా సరకులలో (materials) పై అధికంగా పనిచేయాలో తెలుసు.
అన్ని ప్రతికూల కారణాలవల్ల భారతీయ వ్యాపారులుగాని, చేతివృత్తుల నిపుణులుగాని ఫ్యాక్టరీ వ్యవస్థ పట్ల ఆసక్తి చూపలేదు. భారతీయ వ్యాపారాలు ఎక్కువ భాగం బనియా (Baniya) లేక్ నిపుణి లేదా వడ్డీ వ్యాపారుల కుటుంబాలకి చెందినవారు. వారి వద్ద మూలధనం ఉంది కాని ఎల్లప్పుడూ దాని భద్రత, లాభాల దృష్టిని మాత్రమే కలిగి ఉండేవారు. బ్రిటిష్‌వారు ఫ్యాక్టరీ వ్యవస్థను ఇండియాలో ప్రవేశ పెట్టినప్పుడు భారతీయ వ్యాపారులకు వ్యాపారానికి ఇంకా విస్తృత అవకాశం తలెత్తింది. నౌకాయాన అభివృద్ధి, రైల్వేల నిర్మాణం దేశంలో అంతర్గత వాణిజ్యం, విదేశీ వాణిజ్యం పెరుగుదలకు దోహదం చేసింది. అంతేకాక వడ్డీ వ్యాపారానికి కూడ విస్తృత అవకాశం ఏర్పడింది. ఆ విధంగా వ్యాపారులు లేదా సాంప్రదాయక వృత్తుల ద్వారా లాభాలు ఆర్జించే అవకాశం ఏర్పడటంతో ఫ్యాక్టరీ పరిశ్రమలపట్ల మొగ్గు చూపలేదు. అట్లే చేతివృత్తుల నిపుణులు వద్ద పెట్టుబడి వసతి లేకపోగా వారి విద్యగాని, శిక్షణ గాని లేదు.

ఏది ఏమైనప్పటికీ, 19వ శతాబ్ది మధ్యలో భారతీయులు కూడా పారిశ్రామికవేత్తలుగా రంగంలోకి చేరారు. వారి పాత్ర క్రమంగా, 19వ శతాబ్దం చివరలో క్రమంగా, నిరంతరంగా పెరుగుతూ వచ్చింది. వారు కూడా బ్రిటిష్ వారివలె ఉపయోగించే మేనేజింగ్ వ్యవస్థను ఉపయోగించారు. బ్రిటిష్‌వారు ఏర్పాటుచేసిన కంపెనీలలో వారు మొత్తమైన

నష్టాలు కావటంతోపాటు ఎక్కువ అప్పులు వచ్చాయి. ఇతర సంప్రదాయ వృత్తులను వదిలి, పారిశ్రామికరంగంలో ఎదుగుతున్న భారతీయ వ్యాపార గ్రూపులలో పార్శీలు, గుజరాతీలు, మార్వాడీలు, జైనులు, చెట్టియార్లు పేర్కొనదగిన వారు.

భారతీయ పెట్టుబడిదార్లు ఆదినుంచీ కూడా బ్రిటిష్ మేనేజింగ్ ఏజన్సీలతో, బ్రిటిష్ బ్యాంకులతో పోటీపడవలసి వచ్చింది. భారతీయులు ఏదైనా ఒక పరిశ్రమను ప్రారంభించాలంటే, బ్రిటిష్ మేనేజింగ్ ఏజన్సీల ముందు మోకరిల్లక తప్పేది కాదు. అవే ఆ పారిశ్రామిక రంగాన్ని శాసించాయి. చాలా సందర్భాలలో భారతీయులు స్థాపించిన కంపెనీలను కూడా విదేశీయులు స్వంతంగా నడిపే లేదా పెత్తనం చేసే మేనేజింగ్ ఏజన్సీలు శాసించాయి. బ్యాంకుల్లో అత్యధిక భాగం బ్రిటిష్ పెట్టుబడిదారులవి కావటంచేత భారతీయులకు పరపతి పుట్టటం కష్టసాధ్యమై పోయింది. ఒకవేళ అప్పు పుట్టినా దానిమీద అత్యధిక వడ్డీరేటు చెల్లించవలసి వచ్చేది. అదే బ్రిటిష్ పారిశ్రామికుడు కయితే స్వల్ప వడ్డీరేటుమీద సునాయాసంగా ఋణం లభించేది. 1914లో భారతదేశంలో మొత్తం బ్యాంక్ డిపాజిట్లలో 70 శాతం విదేశీ బ్యాంకుల ఆధీనంలో ఉండేవి.

బ్యాంకులు బ్రిటిష్ వర్తకులు, సరఫరాదారీ కంపెనీలతో, నౌకా సంస్థలతో, బీమా కంపెనీలతో, మార్కెటింగ్ ఏజన్సీలతో, ప్రభుత్వాధికారులతో, రాజకీయ నాయకులతో తమ సన్నిహిత సంబంధాన్ని అవకాశంగా

తీసుకొని భారతదేశంలో బ్రిటిష్ పారిశ్రామిక పెట్టుబడి భారత ఆర్థిక జీవనంలో తమ ప్రాబల్యాన్ని నిలబెట్టుకోడానికి ప్రయత్నించారు. పైగా ప్రభుత్వం భారతీయుల పెట్టుబడికి వ్యతిరేకంగా విదేశీ పెట్టుబడిని ఆదరించే వైఖరిని బుద్ధి పూర్వకంగా చేపట్టింది.

రైల్వే విధానంలో కూడా ప్రభుత్వం భారత పరిశ్రమల పట్ల వివక్షతను ప్రదర్శించింది. విదేశాల నుండి దిగుమతియైన సరుకులకు రవాణా చార్జీలు అతి తక్కువగా వసూలు చేసి దేశీ సరుకుల వ్యాపారాన్ని దెబ్బ తీసింది. విదేశీ వస్తువులకన్న భారతీయ వస్తువుల్ని రవాణా చేయటం కష్టసాధ్యం, అతి ఖరీదు అయింది.

పారిశ్రామికాభివృద్ధిపై 1905 స్వదేశీ ఉద్యమం ప్రభావం:

1905 లో చోటుచేసుకున్న స్వదేశీ ఉద్యమ ఫలితంగా బ్రిటిష్ వస్తువుల ఆర్థిక బహిష్కరణ వల్ల, స్వదేశీ వస్తువులకు గిరాకీ పెరిగింది. దేశీయ పరిశ్రమలలో పెట్టుబడి పెట్టడానికి ప్రోత్సాహం కలిగింది. అనేక బట్టల మిల్లులు, అగ్గిపెట్టెలను, సబ్బులను తయారుచేసే కర్మాగారాలు, పాదరక్షలను తయారుచేసే కర్మాగారాలు చాలాచోట్ల స్థాపించబడ్డాయి. పి.సి. రే బెంగాల్ కెమికల్ కర్మాగారాన్ని స్థాపించారు. రవీంద్రనాథ్ టాగూర్ స్వదేశీ స్టోర్‌ను తెరిచారు. బ్యాంకులను, బీమా కంపెనీలను స్థాపించడానికి చాలామంది జమీందార్లు వ్యాపారులు రాజకీయనాయకులతో కలిశారు. మద్రాసు రాష్ట్రానికి చెందిన చిదంబరం పిళ్లై ట్యూటికోరిన్‌లో స్వదేశీ స్టీమ్ నావిగేషన్ కంపెనీ స్థాపించారు. ఈ స్వదేశీ ఉద్యమం ముఖ్యంగా బట్టల మిల్లుల పరిశ్రమను కొంత ముందుకు నడిపింది.

22.12.05

20వ శతాబ్దం [illegible]

12/22.05

20వ శతాబ్దం తొలి అర్ధభాగంలో పారిశ్రామికాభివృద్ధి

or

Private Enterprise and industrial growth in the first half of 20th century.

Ans:

A) స్వదేశీ ఉద్యమ కాలంలో పారిశ్రామికాభివృద్ధి:

చూ. పే. 66 last para

ఈ పరిణామాలవల్ల తెలిసిన నిజం ఏమంటే భారతదేశంలో భారతీయుల యాజమాన్యంలో పారిశ్రామికాభివృద్ధి, భారతీయ స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో ముడిపడి వుందని. నాటినుంచి భారతీయ పెట్టుబడిదారు వర్గాలు భారత జాతీయ కాంగ్రెస్ నాయకులను తమవైపు ఆకర్షించుకోవటం, వారి నాయకత్వానికి మద్దతు ఇవ్వటం మనం గమనిస్తాము. ఈ పెట్టుబడిదారి వర్గం భారత జాతీయ కాంగ్రెస్ కార్యక్రమాలను, విధానాలకు ఆర్థిక సహాయం అందించటం కూడ జరిగింది.

1907లో జంషెడ్‌పూర్ వద్ద జంషెట్‌జీ టాటా దేశంలో మొట్టమొదటి ఇనుము ఉక్కు కర్మాగారాన్ని స్థాపించటం చాల ప్రముఖమైన పరిణామము. ఆ కర్మాగారం 1911లో పిగ్ ఇనుమును, 1913 నాటికి స్టీల్ ను ఉత్పత్తి చేయటం ప్రారంభించింది.

ఇండియాలో పారిశ్రామికాభివృద్ధిపై మొదటి ప్రపంచ యుద్ధ ప్రభావం:

* 1914-18 మధ్య జరిగిన మొదటి ప్రపంచ యుద్ధం భారతదేశ పారిశ్రామికవేత్తలకు ఒక వరంలాగా

పరిణమించింది. ~~[struck]~~ విదేశీ దిగుమతులు[1] ~~[struck]~~ చాల తక్కువ స్థాయికి పడిపోయినవి. కాగా యుద్ధం కోసం ప్రభుత్వం చేసే కొనుగోళ్లు[2] పెరిగాయి. దీనికితోడు ముడి సరుకుల[3] ఎగుమతులు తగ్గిపోయాయి, వాటి ధరలు[4] కూడ తగ్గి భారతీయ పారిశ్రామికవేత్తలకు ప్రయోజనకరం అయింది. అయితే కార్మికుల వేతనాలు అంతగా[5] పెరగలేదు. ~~[struck]~~ పెట్టుబడి దారులంతా యుద్ధ కాలంలో మంచి లాభాలు వచ్చేందుకు వీలయ్యింది. ఒకరకంగా చెప్పాలంటే మొదటి ప్రపంచ యుద్ధం భారతీయ పరిశ్రమలకు విదేశీ పోటీనుండి ఒకరకమైన రక్షణను కల్పించింది. ఈ కారణాల ఫలితంగా నూలు-వస్త్ర, జనుము, చర్మ ఉత్పత్తులు, ఉక్కు, ఉన్ని వస్త్రాల ఉత్పత్తి బాగా ఎక్కువ అయింది. భారతదేశ మిల్లులు, ఫ్యాక్టరీలు వాటి ఉత్పత్తిని పెంచగాని, ఉత్పాదకత యొక్క పూర్తి స్థాయిని చేరుకున్నాయి. అయితే భారీ పరిశ్రమలు, యంత్ర పరికరాల పరిశ్రమలు తగినంత లేని కారణంగా, పారిశ్రామిక అభివృద్ధి కావలసినంత వేగంగా జరుగలేదు.

ఈ యుద్ధం యొక్క రాజకీయ ప్రభావం ఏమిటంటే రాజకీయ ~~[struck]~~ ~~[struck]~~ చైతన్యం కలుగుతున్న వేగం పెరిగింది. దేశభక్తి ~~[struck]~~ కారణంగా భారతీయ పరిశ్రమలకు రక్షణ కల్పించాలని ~~[struck]~~ ఇండియన్లు డిమాండ్ చేశారు. ప్రభుత్వం యొక్క స్పందన కొంచెమైనా అనుకూలంగా

ఉంది. 1915లో హార్డింజ్ ప్రభుత్వ

భారతదేశం యుద్ధం తర్వాత ఒక
తయారుదారీ దేశంగా తన ప్రభుత్వం చేయగలిగిన
మరికొన్ని చేసే సహాయాన్నంతా చేయవచ్చని డిమాండ్ చేసే
అర్హత కలిగి ఉంటుందని ప్రకటించారు. ఈ దిశలో మొదటి
అడుగుగా ప్రభుత్వం 1916లో పారిశ్రామిక కమీషనను ఏర్పాటు
చేసింది. పరిశ్రమలలో భారతీయులు పెట్టుబడి పెట్టేందుకు
గల అవకాశాలను, ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి ఏవిధంగా
సహాయం చేయవచ్చు అనే
అంశాలపై నివేదికను ఇవ్వవలె.

1917లో ప్రభుత్వం ఏర్పాటుచేసిన "ఇండియన్
మ్యునిషన్స్ బోర్డు", సైన్యానికి కావలసిన పరికరాలను
ఇండియాలోనే తయారుచేసే విధానాన్ని సిఫారసు చేసింది.
అటువంటి పరికరాల తయారీకి ఇండియాలో నూతన పరిశ్రమల
ఏర్పాటుకు కూడా సిఫారసు చేసింది.

రెండు యుద్ధాల మధ్య కాలంలో రక్షణ (1918-1939):

మొదటి ప్రపంచ యుద్ధం 1918లో అంతం
అయ్యేసరికి భారతీయ పరిశ్రమలకు రక్షణ కల్పించవలసిన
అవసరం స్పష్టమవుతుంది. బ్రిటిష్ వారి భారతీయుల
పనులపై దుష్ప్రభావాన్ని చూపకపోయినా, కాని
పరిశ్రమలను పోషించింది. కొన్ని ఉదారమైన చర్యలు
చేపట్టడం తప్పనిసరి కాగా, వలస పాలనా యంత్రాంగం
నిర్లిప్తంగా కొన్ని చర్యలు చేపట్టింది. వాటిలో కొన్ని:

1) 1919 డిసెంబరులో ప్రభుత్వం "స్టోర్స్ పర్చేజ్

కమిటీని నియమించగా, అది ~~సవర్ణ~~ ప్రభుత్వం కొనుగోళ్లను సంబంధించి భారతీయ పరిశ్రమలకు గ్యారంటీతో కూడిన తన్నత్తు కొనుగోళ్ల ఆర్డర్లను ఇవ్వవలసిన అవసరం ఉందని సిఫారసు చేసింది.

(2) మాంటెగు - చెమ్స్‌ఫోర్డ్ సంస్కరణలు భారతదేశానికి ద్రవ్య స్వాతంత్ర్య ~~విధానాన్ని~~ విధానం ఉండటానికి మొగ్గ చూపింది. భారత ప్రభుత్వం, చట్ట సభలకు అధికారం కుదిరిన ద్రవ్య పరమైన అంశాలపై "సెక్రటరీ ఆఫ్ స్టేట్" జోక్యం ~~ఉండకూడదు~~ ఉండకూడదని స్థూలంగా ఒక అంగీకారానికి ~~[illegible]~~ రావడం జరిగింది.

(3) 1921లో ప్రభుత్వం "సర్ ఇబ్రహీం రహీంతుల్లా" చైర్మన్‌గా ఒక 'ఫిస్కల్ కమిషన్'ను నియమించింది. ఆ కమిషన్ 1923లో తన నివేదికను సమర్పించింది. ఆ నివేదికలో కమిషన్, అభివృద్ధి ప్రారంభ దశలో ఉన్న పరిశ్రమలకు, అన్యాయమైన పోటీనెదుర్కొంటున్న పరిశ్రమలకు రక్షణ కల్పించాలి విధానా ద్రవ్యాపరమైన రక్షణ కోసం పరిశ్రమలకు 3 నిబంధనలు విధించింది. అవి:

(1) రక్షణ పొందకోరే పరిశ్రమ, ~~[illegible]~~ సరిపడిన ముడిసరుకుల సరఫరాను, శ్రామికశక్తి, చౌకగా విద్యుత్తు, దేశంలోనే పెద్దగా మార్కెట్ చేసే అవకాశం వంటి సహజమైన ప్రయోజనాలను కలిగివుండాలి.

(2) రక్షణలేని పక్షంలో, దేశ శ్రేయస్సు దృష్ట్యా [illegible]

అవసరమైనంత వేగంగా అభివృద్ధి చెందలేని పరి

2) అయిపోయింది

3) మరియు, ఉత్పత్తి పెరుగుదల ప్రపంచ మార్కెట్

పరిశ్రమలు అయిపోయింది

ఈ కమీషను ...

పరిశీలించి ... సిఫారసు చేసింది ...

1939 - 47 ...

1939 ...

భారతీయ వ్యాపార సంస్థలు

... బీమా, వాణిజ్యం,

... వైవిధ్యీకరణ

... ఉత్పత్తి ...

... వ్యాపార ...

పరిశ్రమ ... వ్యాపార ...

... స్థాపించబడినది, నిర్వహించబడుతున్నది

... ంది

(3)

ఇంపీరియల్ ప్రిఫరెన్స్ పద్ధతి రుద్దబడుతుండటం అననుకూల అంశాలు ఎదురైనప్పటికీ, భారతీయ పారిశ్రామిక రంగం 1923-39 మధ్య కాలంలో చెప్పుకోదగ్గ ప్రగతిని సాధించింది.

భారతీయ పారిశ్రామికవేత్తలు ప్రభుత్వం అందించిన రక్షణను ఆసరాగా తీసుకొని రక్షిత పరిశ్రమలను వేగంగా అభివృద్ధి పరిచారు. వారు ఇండియా మార్కెట్ అంతటిని లేదా కైవసం చేసుకొని ముఖ్యమైన రంగాల్లో విదేశీ పోటీని పూర్తిగా తొలగించివేశారు.

1939-47 ల మధ్య పారిశ్రామికాభివృద్ధి; భారతీయ పెట్టుబడిదారుల వర్గం; ప్రభుత్వ విధానం:

1939లో సంభవించిన రెండవ ప్రపంచ యుద్ధం తయారీ సరకులకు అత్యవసర డిమాండును సృష్టించింది. విదేశాలనుంచి ఈ తయారీ సరకుల దిగుమతి దాదాపు ఆగిపోయింది, వాటి కోసం ప్రభుత్వ డిమాండ్ పెరిగింది. సహజంగానే ఇది అప్పటికే ఉన్న పరిశ్రమలు విస్తరించటానికి తోడ్పడింది. "వార్ బేబీస్" (war babies) గా పిలువబడిన కొత్త నూతన పరిశ్రమలు ప్రారంభించబడ్డాయి. అయితే, యుద్ధ కాలంలో యంత్రాలు, యంత్ర పరికరాలు, స్టోర్స్, సాంకేతిక పరిజ్ఞానం దిగుమతి చేసుకునే అవకాశం లేకపోవడం, పరిశ్రమల విస్తరణ, నూతన పరిశ్రమల స్థాపన అంతగా జరుగలేదు.

అది సమయంలో యుద్ధకాలంలో ఉండుకున్న అవకాశాలు లాభాలు భారతీయ పెట్టుబడిదారులకు లాభ వ్యాపారాలను విభిన్న రంగాలలో విస్తరించడానికి తోడ్పడ్డాయి. పెద్ద భారతీయ వ్యాపార సంస్థలు, నూతన జాయింట్ స్టాక్ కంపెనీలను స్థాపించడం, నూతన బ్యాంకులను ప్రోత్సహించడం, జీవిత బీమా కంపెనీలను ఏర్పాటు చేయడం చేపట్టాయి. భారతీయ పెట్టుబడిదారులు - విదేశీ పెట్టుబడిదారుల మధ్య పెరుగుతున్న సహకారం గుర్తించదగిన పరిణామం. ఇది ముఖ్యంగా ఇండో-బ్రిటిష్ జాయింట్ వెంచర్లు ఉమ్మడి మేనేజింగ్ ఏజెన్సీస్, ఉమ్మడి పారిశ్రామిక [illegible] ద్వారా వ్యక్తమైంది. ఇంకా కొత్త ఒరవడి ఏమంటే పెద్ద భారతీయ వ్యాపార సంస్థలు వార్తా పత్రికలు, బ్యాంకులు, బీమా, వాణిజ్యం, సేవా రంగాలు మొదలైన విధంగా వైవిధ్యీకరణ చేపట్టాయి. ఈ కారణంగా ఇవి ఇంకా పెద్ద వ్యాపార సంస్థలుగా ఎదిగాయి.

పత్రికల [illegible] అప్పటి [illegible] తరువాత పరిశీలనకు 1944 ప్రముఖులతో ఒక క్రొత్త టాటా బిర్లా ప్లానును ఏర్పాటుచేసింది. ఈ ప్లాను కొంతమేరకు ఉదారవాద పరిణామాలను సూచించింది:

1) రష్యా తరహా పద్ధతిలో పంచవర్ష ప్రణాళికలపై ఆధారపడి స్థాపించబడినది, నిర్వహించబడుతున్నది అయివుండాలి

2) పరిశ్రమలు సహజమైన, ఆర్థికపరమైన advantages కలిగి వుండి, కొంతకాలం తర్వాత రక్షణ లేకుండానే అభివృద్ధి చెందగలగాలి.

3) జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ఇక పరిశ్రమలకు రక్షణ కల్పించవలసిన అవసరం కలిగివుండాలి; అట్టి రక్షణ కల్పించటం వల్ల ఆర్థిక భారం మరీ ఎక్కువగా ఉండరాదు.

1923లో Triple Formula ప్రకారంలో విధించినప్పుడు పై సూత్రాలు ఉదారంగా ఉన్నప్పటికీ, బ్రిటిష్ వారి సిద్ధాంతాలు మరియు సామ్రాజ్యాల పరమైన ప్రాధాన్యత చెల్లింపులు కావటంలో శ్రద్ధ అంతగా సంభావించి భావించటం జరిగింది.

నూతన పారిశ్రామికవేత్తల ఆవిర్భావం, భారతీయ పెట్టుబడిదారీ వర్గాన్ని బలోపేతం చేసిందని చెప్పవచ్చు. పెట్టుబడిదారీ వర్గం జాతీయోద్యమం నుండి బలాన్ని పుంజుకుంది; అంతేగాక జాతీయోద్యమానికి ఆర్థిక సహాయం అందించి దాని విస్తరణకు సాయపడింది. స్వాతంత్ర్యం వచ్చేనాటికి భారతీయ పెట్టుబడి వర్గం బాగా విస్తృతమైనది, ప్రముఖమైన సాంఘిక-ఆర్థిక శక్తిగా ఎదిగి, రాజకీయ నిర్ణయాలను ప్రభావితం చేసే సామర్థ్యం కలిగివుంది.

విదేశీ పెట్టుబడి తరలింపు: మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభ కాలంలో భారత దేశంలోని భారీ పరిశ్రమలు

ఉద్యోగుల్లో కూడా సగభాగాన్ని స్త్రీలను నియమించేవారు. అయితే ఈ నిష్పత్తిని క్రమంగా తగ్గించింది. ఒక అంచనా ప్రకారం పారిశ్రామిక రంగంలో 1914లో మహిళా కార్మికులు 43 శాతం ఉన్నట్లు నిర్ధారించగా, 1935లో అది 10 శాతానికి తగ్గగా, 1948లో 3.6 శాతానికి పడిపోయింది.

కార్మికులు క్రమేణా స్వంత సంఘాల్ని, ట్రేడ్ యూనియన్లను కూడా అభివృద్ధి చేసుకున్నారు. 1914లో కార్మికశక్తిలో మొత్తం సంఘాల సభ్యుల్లో 70 శాతం మహిళా సంఘాల అధీనంలో ఉండేది. 1937 నాటికి వారి వాటా 57 శాతానికి తగ్గింది.

బ్రిటిష్ వారి యొక్క సామ్రాజ్యవాద విధానాలు ఇండియాలో మత వ్యవస్థల ఆవిర్భావానికి, పెరుగుదలకు, ప్రాబల్యానికి అనుకూల వాతావరణాన్ని కల్పించాయి. ఒక మతతత్వ వ్యవస్థ (1) సాధారణంగా ఒక మతానికి చెందిన వారి ప్రయోజనాలను ప్రోత్సహించడానికి నిర్వహించబడి-నప్పటికి, పరోక్షంగా అది బ్రిటిష్ వారి (2) సామ్రాజ్యవాద ప్రయోజనాలను, అట్లే అవకాశవాద (3) నాయకుల వ్యక్తిగత లక్ష్యాలను ప్రోత్సహించడానికి కూడా తోడ్పడేది. హిందూ మహాసభ విషయంలోనేగాక, ముస్లిం లీగ్, అకాలీ దళ్, అఖిల భారత అణగారిన వర్గాల ఫెడరేషన్ వంటి వ్యవస్థల విషయంలో కూడా ఇట్లే జరిగినది.

హిందువులందరిని అఖిల భారత స్థాయిలో ఒకే వ్యవస్థ క్రింద సమీకరించాలని చేసిన పెద్ద ప్రయత్నాల ఫలితమే హిందూ మహాసభ ఆవిర్భావము.

ఢిల్లీలో 1900లో ఒక ~~జాతి~~ మహారాజా దర్భంగా అధ్యక్షతన ~~ఒక~~ జాతీయ సదస్సు జరిగింది. దాదాపు లక్షమంది ప్రజలు దీనికి హాజరయ్యారు.

1902లో వివిధ స్థలాల్లో స్థానికంగా ఉన్న పెద్ద ~~సభ~~ సంస్థలను కలిపి ~~సభ~~ "భారత ధర్మ మహామండల్" ను ఏర్పాటు చేశారు. సనాతన ధర్మాన్ని అనుసరించు హిందూ మత విధులను ప్రోత్సహించడం ఈ మహామండల యొక్క ఉద్దేశ్యము. 1905లో ఈ మహామండల కేంద్ర

125

కార్యాలయం బెనారస్ లో ఏర్పాటుబడింది. ఈ సంస్థ ఆధ్వర్యం: హిందీ లో ఒక మాస పత్రికను, హిందీలో భాషలలో పెక్కు మాగజైన్లను ప్రచురించింది. స్వామి శ్రద్ధానందుల సారథ్యంలో గురు ప్రభుత్వం చెంది పట్టణాలలో, గ్రామాలలో దీనికి దాదాపు 600 స్కూల్ శాఖలు ఏర్పడినవి. 1912లో మహారాజ దర్భాంగ దీనికి జనరల్ ప్రెసిడెంట్ అయినాడు.

✓ పంజాబ్‌లో కూడ ఇలువంటి ఉద్యమాలు సాగాయి. 1909లో లాహోర్‌లో సర్ లాల్ చంద్ అధ్యక్షతన ఒక సదస్సు జరిగింది. భారతీయులందరిని ఒకే జాతిగా పరిగణించాలని కాంగ్రెస్ యొక్క ప్రయత్నాలను ఈ నాయకులు విమర్శించారు. లాల్ చంద్ అనే నాయకుడు ఒక హిందువు, తాను మొదట హిందువుననీ, తరువాత మాత్రమే భారతీయుడనని విశ్వసించాలని ③ 1911 నుండి 1914 వరకు ఇంకా నాలుగు సదస్సులు వేరువేరు పట్టణాలలో (ఢిల్లీ, అమృతసర్, ఫిరోజ్‌పూర్, ఆగ్రా) జరిగాయి.

① హిందూ మహాసభ స్థాపన, బాల్యస్థ చరిత్ర అంటే స్వల్పంగా తెలుపు. 1910లో అలహాబాద్‌లోని హిందూ నాయకులు ఒక అఖిల భారత హిందూ మహాసభను ఏర్పాటు చేయాలని తలపెట్టారు. 1911లో పంజాబ్ హిందూ మహాసభ అమృతసర్‌లో హిందూ సదస్సును

~~సర్వహిందూ~~ (4) [అఖిల భారత హిందూ మహాసభ మొదటి సమావేశం 1915 లో మహారాజా కాశిం బజార్ అధ్యక్షతన జరిగినట్లు తెలుస్తోంది. వారణాశిలో 1923 లో జరిగిన ఏడవ సమావేశాన్ని పేర్కొంటూ "ది ఇండియన్ యాన్యువల్ రిజిస్టర్" మొదటి సారిగా హిందూ మహాసభను గుర్తు చేసింది] అయితే ~~హిందూ మహాసభ~~ (2) [1910 లో అలహాబాద్ లో జరిగిన ప్రముఖ హిందూ నాయకుల సమావేశమే అలహాబాద్ కేంద్రంగా ఒక అఖిల భారత హిందూ మహాసభను ఏర్పాటు చేయాలని తలపోయడమే "హిందూ మహాసభ" పుట్టింది అని చెప్పవచ్చు. అయితే ఏది కార్యరూపం దాల్చలేదు. కాని 1911 లో అమృతసర్ లో పంజాబ్ హిందూ సభ ఆధ్వర్యంలో ఒక హిందూ సదస్సు జరిగింది] ~~హిందూ సదస్సు యొక్క వార్షిక సమావేశాలు అఖిల భారత స్థాయిలో హరిద్వార్ వద్ద జరిగేవి.~~ అఖిల భారతీయ హిందూ సదస్సు కేంద్ర స్థానం హరిద్వార్ లో ఏర్పాటు చేయబడింది. ~~అఖిల భారతీయ హిందూ సదస్సు యొక్క 5వ సమావేశం ఢిల్లీలో 1918 లో జరిగింది. సర్ రాంపాల్ సింగ్ దీనికి అధ్యక్షత వహించారు. వివిధ ప్రాంతాల నుండి ప్రతినిధులు దీనికి హాజరయ్యారు. హిందూ మహాసభ ప్రారంభం ఇదేనని చెప్పవచ్చు.~~

1921-22 ప్రాంతాల్లో మలబార్ తీరం లోను, ముల్తాన్ లోను జరిగిన మతకల్లోలాలలో హిందువులు చాలామంది ప్రాణాలు కోల్పోయారు. వారి ఆస్తులు కూడా

జాతి విభజించబడటం లేదా ధ్వంసం చేయబడటం జరిగింది. హిందువుల్లో ఒక వర్గం హిందువులను ఆర్య(1) జాతీయతకు సిద్ధం చేయాలని ప్రయత్నించారు. దాగా ముస్లింలతో పాటు క్రైస్తవ మిషనరీలు కూడా మత మార్పిడులను ఉధృతంగా చేపట్టడంతో హిందువులు తమ మతాన్ని, సంస్కృతిని(2) రక్షించుకోవలసిన అవసరం ఏర్పడింది. పండిట్ మదన్ మోహన్ మాలవీయ లాంటి ప్రముఖ నాయకులు క్రమంగా ముస్లింలు, క్రైస్తవులు భారతదేశంలో మతం మార్పిడులను కొనసాగిస్తారని, ఇండియాలో ఉన్న ముస్లింల్లో అధిక భాగం హిందువుల నుండి మార్పిడి చేసినవారని పేర్కొన్నారు. దీనికి ప్రతిగా మతం మార్పిడుల, హిందూ మహాసభ ఏర్పాటయింది. 1923లో ~~మల్కానా రాజపుత్రులు~~ ఇస్లాంను స్వీకరించిన 4½ లక్షలమంది మల్కానా రాజపుత్రులను హిందూ మహాసభ, ~~[illegible]~~ వారి అభిప్రాయాలకు అనుగుణంగా తిరిగి వారిని హిందూమతంలోకి మార్చింది. "శుద్ధి సంఘటన్" అనే పదాలు హిందూ మహాసభ ఆందోళనలో చాలా ప్రాముఖ్యత పొందాయి. భారత జాతీయ కాంగ్రెస్ రాజకీయ సంస్థ కనుక, సాంఘిక సాంస్కృతిక విషయాల పట్ల శ్రద్ధ వహించ జాలదని, ఆ పని హిందూ మహాసభ నిర్వహిస్తుందని మదన్ మోహన్ మాలవీయ పేర్కొన్నారు.

హిందూ సమాజంలో ~~[illegible]~~ ఉన్న బాల్య వివాహాలు, కులతత్త్వం

(3) [illegible] వంటి చౌదరిలు పార్లమెంటరీ [illegible]

హిందూ మహాసభ ~~ప్రారంభించింది~~ నిర్వహించబడింది.
ఈ విధంగా అది కాంగ్రెస్ కు పోటీ కాదని, ఒక విధంగా
అది కాంగ్రెస్ కు సహకారం చేస్తుందని మాలవీయ
పేర్కొన్నారు. [అంతేకాక ఎన్నికల ద్వారం ప్రభుత్వ
పదవులలో ముస్లింలకు ముస్లింల సంఖ్యకు మించి
ప్రాతినిధ్యం కోరుతున్న కారణంగా, దీనిని ప్రతిఘటించి
హిందువులనందరిని సంఘటితం చేసి వారికి సరైన
ప్రాతినిధ్యం లభించేటట్లు చూడవలసిన ఆవశ్యకతను
మాలవీయ వివరించారు.]

(4) అనుకూలమైన రాజకీయ విషయాలు కూడా
హిందూ మహాసభ సమావేశాలలో చర్చకు వచ్చాయి.
1924 లో బెల్గాంలో జరిగిన సభ రెండు తీర్మానాలు
చేసింది. వాటిలో ఒకటి హిందువులను సాంఘికంగా,
మతపరంగా ఉద్ధరించటం, వారి రాజకీయ హక్కులను
పరిరక్షించటానికి సంబంధించింది. రెండవది
హిందూ-ముస్లిం సమస్యల సంబంధాలు రాజకీయ
సంస్థలలో విషయంలో హిందువులకు ~~[illegible]~~
ప్రాధాన్యత కల్పించేందుకు ఒక కమిటీని నియమించటానికి
సంబంధించింది. హిందూ మహాసభ క్రమంగా సాంఘిక, మత
పరమైన విషయాలు కంటే రాజకీయ విషయాలపై శ్రద్ధ వహించి,
దేశ రాజకీయాలలో ముస్లిం లీగ్ వలె ప్రత్యక్షంగా ఒక
రాజకీయ సంస్థగా రూపు దిద్దుకుంది. బెల్గాం సభలో
ఆధ్యక్షత వహించిన మదన్ మోహన్ మాలవీయ, ఎన్నికల ద్వారా

విభిన్న సంస్థలలో ముస్లింలీగ్ మతపరమైన ప్రాతినిధ్యం కోసం కోరింది కనుక, దీనికి ప్రత్యేకంగా హిందువుల సంరక్షణ సంఘటితం పరచి స్వతంత్ర్యం కోసం కృషి చేయవలసిన ఆవశ్యకతను వక్కాణించారు.

1938లో వి.డి. సావర్కర్ హిందూ మహాసభ అధ్యక్షుడైనారు. అతడు అధ్యక్ష పదవికి మరల, మరల ఏడు పర్యాయాలు ఎన్నికైనారు. అతని నేతృత్వంలో హిందూ మహాసభ రాజకీయ కార్యక్రమాల్ని చేపట్టింది. భారత జాతీయ కాంగ్రెస్ యొక్క ముస్లిం బుజ్జగింపు విధానం నచ్చని సావర్కర్ "హిందూ రాజ్"[1] భావనను ప్రాముఖ్యం కల్పించారు. ~~[illegible]~~ భారతదేశం హిందువుల భూమి అని, అది ఒక జాతినే అనగా హిందూజాతినే కలిగివుందని ఏక భారత రాజ్యంలో[2] ముస్లిములు మైనారిటీలుగా తమ స్థానాన్ని అంగీకరించాలని, అయితే వారి పట్ల న్యాయబద్ధంగా[3] వ్యవహరించటం జరుగుతుందని, వారికి "ఒక వ్యక్తికి ఒక ఓటు"[4] అనే ప్రాతిపదిక పై సమాన రాజకీయ హక్కులు కల్పించబడతాయని పేర్కొన్నారు. జాతీయ భాష గురించి తన అభిప్రాయాన్ని వెల్లడిస్తూ ప్రజాస్వామ్య పరంగా ~~[illegible]~~[5] మెజారిటీ ప్రజల భాష జాతీయ భాష అవుతుందని పేర్కొన్నారు.

ముస్లింలీగ్ కాంగ్రెస్‌ను ముస్లిం వ్యతిరేక సంస్థ అని ఏవిధంగా అభివర్ణించిందో, హిందూ మహాసభ

మరి కాంగ్రెస్‌ను(6) హిందూ-వ్యతిరేక సంస్థ అని అదే 83 స్థాయిలో విమర్శించింది. వి.డి. సావర్కర్ మరణించిన తర్వాత డా॥ ఎస్.పి. ముఖర్జీ హిందూ మహాసభ నాయకుడైనాడు. అతడు సభను జాతీయవాదుల(7) వ్యవస్థగా ఉపయోగించుటకు ప్రయత్నించారు.

భారతదేశంలో ముస్లిం జన బాహుళ్యంలో ముస్లిం లీగ్ పొందినంతటి ప్రాముఖ్యం హిందూ మహాసభ హిందూ జన బాహుళ్యంలో పొందలేక(8) పోయింది. పాకిస్తాన్ కోసం ముస్లిం లీగ్ డిమాండ్ చేసినట్లే హిందూ మహాసభ "అఖండ(9) హిందూస్థాన్" కోసం డిమాండ్ చేసింది.

హిందూజాతి, హిందూ సంస్కృతి, హిందూ నాగరికత, హిందూ రాజ్ లక్ష్యంగా హిందూ మహాసభ చేసే ప్రచారం వల్ల ముస్లిం లీగ్ వైఖరి మరింత కఠినంగా మారి; ముస్లిం లీగ్ అనుమానం మరింత బలపడి పాకిస్తాన్ కోసం డిమాండ్ మరింత కృతనిశ్చయంతో కృషి చేసింది. ముస్లిం లీగ్ పాకిస్తాన్ కోరడానికి హిందూ మహాసభ పరోక్షంగా ఒక సాధనంగా పరిణమించింది.

GIST

Intro → • బ్రిటిష్ వారి సామ్రాజ్యవాద విధాన ఫలితం
• ప్రత్యక్షంగా ఆయా మతాల ప్రజల కోసం
పరోక్షంగా బ్రి. సామ్రా. వి. + నాయకుల వ్యక్తిగత

పుట్టుక, తొలినాళ్ళ చరిత్ర

1900 — Delhi
1902 — మధుర
1909 — లాహోర్
1910 — ~~అలహాబాద్~~
